టాప్ న్యూస్



## ట్రంప్ నిర్ణయం తెలంగాణకు తీవ్రనష్టం

- ట్రంప్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది?
- మంత్రి శ్రీధర్ బాబు ఫైర్
- కేంద్రం వెంటనే స్పందించాలని డిమాండ్

02




## అంబరాన్ని తాకేలా విజయవాడ ఉత్సవ్

- 286 ఈవెంట్స్‌తో వరల్డ్ బిగ్గెస్ట్ ఫెస్టివల్ కార్నివాల్
- ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రులకు శరవేగంగా ఏర్పాట్లు
- హెలీకాప్టర్ రైడ్, గ్యాస్ ఎయిర్ బెలూన్స్, ఎగ్జిబిషన్, జలక్రీడలు, సినీ, సాంస్కృతిక ప్రదర్శనలు

02

## ఆటపాటలతో బతుకమ్మ వైభవంగా జరుపుకోవాలి



- రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ పండుగ శుభాకాంక్షలు

04



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

## తొక్కుకుంటూ పోవడమే

తెలంగాణ రాజకీయాలపై జూబ్లిహిల్స్ ప్రభావం స్పష్టంగా ఉండనుంది. జూబ్లిహిల్స్ బిఆర్ఎస్ సిట్టింగ్ సీటు కాగా, ఇది కాంగ్రెస్ గెలిస్తే బిఆర్ఎస్ పై ఆధిపత్యం సాధించడంతో పాటు వచ్చే స్థానిక ఎన్నికలకు, జీహెచ్ఎంసి ఎన్నికలకు బూస్టర్ లా పనిచేస్తుంది. తేడాకొడితే వివిధ రకాల ప్రయోజనాలు ఆశించి దక్కనివారు అధికారపార్టీలో స్వరం పెంచే అవకాశాలున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో సున్నా ఫలితాల తర్వాత ఈ సీటు గెలుచుకోవడం బిఆర్ఎస్ కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పెద్ద సవాల్. కిషన్ రెడ్డి పార్లమెంట్ పరిధిలోని ఓ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నిక గెలుపు ఓటములు ఆయనపైనా ప్రభావం చూపనున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలకు జూబ్లిహిల్స్ బై పోల్ ఓ లిట్మస్ టెస్ట్.

- తాజా రాజకీయాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్

ఎడిటోరియల్ పేజీ 4లో

ANN తెలుగు
Follow: @ANNTELUGU
21-09-2025
# మహా పత్రిక
ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 287 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

# భారతీయులపై ట్రంప్ పిడుగు

### ఎన్నారైల లైఫ్ ఒక్కసారిగా తలకిందులు

**హెచ్ -1 బీ వీసా లక్షడాలర్లకు పెంపు**

ఇక అమెరికా ఆశలు వదులుకోవాల్సిందే...

ట్రంప్ ఒక్క సంతకంతో.. టీసీఎస్, ఇన్ఫీ, హెచ్‌సీఎల్‌కు పెద్ద దెబ్బ

ఐదు కంపెనీలపైనే 11వేల కోట్ల భారం



**మహా :** అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు పిడుగులాంటి వార్త. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. హెచ్ 1 బీ వీసాపై కీలక నిర్ణయం తీసుకున్నారు. హెచ్ 1 బీ వీసా దరఖాస్తుపై వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేశారు. ఇకమీద అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు.. విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బంగారు బాతును చంపేసుకుని ఒక్క సారే అన్ని గుడ్లను తీసుకోవాలని అత్యాశపడుతున్నారు. అందుకే ఆర్థిక వ్యవస్థను నాశనం చేసేసే నిర్ణయాలు తీసుకుంటున్నారు. తమ దేశానికి అత్యంత విలువైన మానవ వనరులు రాకుండా చేసుకుంటున్నారు. ఇప్పటి వరకూ వీసాలు.. ఇతర నిబంధనలు పెట్టిన ఆయన తాజాగా హెచ్ 1బి వీసాపై గురి పెట్టారు.

మిగతా 2లో


# ట్రంప్ మన శత్రువు

### అమెరికాపై ఆధారపడొద్దు..

**భారత్‌నే బలంగా మార్చుకుందాం..**

ఆత్మాభిమానంతో బతుకుదాం

హెచ్ 1 బి వీసాలపై మోదీ సంచలన రియాక్షన్



**ఢిల్లీ, మహా :** ప్రధాని మోదీ హెచ్ 1బి వీసాలపై అమెరికా విధించిన లక్ష డాలర్ల రుసుముపై స్పందించారు. విదేశాలపై ఆధారపడడం అన్నింటి కన్నా పెద్ద శత్రువు అని అన్నారు. మనమంతా కలిసి ఆ శత్రువును జయించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్ 1బి వీసాలపై లక్ష డాలర్ల రుసుము విధించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫైళ్లపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. సెప్టెంబర్ 21 నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది. దీంతో ఈ వీసాలను అత్యంధికంగా వినియోగించుకుంటున్న భారత టెకీల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ అంశం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థలు ఈ వీసాలు కలిగిన ఇతర దేశాల ఉద్యోగులు వెంటనే అమెరికా వచ్చేయాలని ఆదేశించింది. మరో వైపు స్వదేశాలకు వెళ్తున్న వారు కూడా మార్గ మధ్యలోనే తమ జర్నీ క్యాన్సెల్ చేసుకుని తిరుగు ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో ఫ్లైట్ల ఛార్జీలు ఒక్క సారిగా

మిగతా 2లో

# మోదీ బలహీన ప్రధాని

### హెచ్1బి వీసాలపై రాహుల్ గాంధీ

**గతంలోనే హెచ్చరించినా మోదీ పట్టించుకోలే..**



**న్యూఢిల్లీ, మహా :** హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాక పోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు. 'మోదీ బలహీన ప్రధాని. మళ్లీ ఇదే మాట చెబుతున్నా' అని రాహుల్ తాజా ట్వీట్‌లో విమర్శించారు. రాహుల్ అభిప్రాయాన్నే కాంగ్రెస్ నేత పవన్ ఖేరా వ్యక్తం చేశారు. ట్రంప్ కుట్రలపై రాహుల్ 2017లోనే

మిగతా 2లో

SRI GOLD
TRUSTED GOLD BUYERS

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,11,330 |
| 22 క్యారెట్ | 1,02,050 |
| సిల్వర్ (కేజీ) | 1,33,000 |

## తరతరాలు నిలిచేలా మేడారం అభివృద్ధి

### జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి: సీఎం రేవంత్

మేడారం అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష.. 23న క్షేత్రస్థాయి పర్యటనకు ముఖ్యమంత్రి

**హైదరాబాద్, మహా:** ఆసియాలోని అతిపెద్ద గిరిజన సంప్రదాయమైన సమ్మక్క సారలమ్మ మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా మేడారం అభివృద్ధి ప్రణాళికలపై క్షేత్రస్థాయిలో సమ్మక్క సారలమ్మ పూజారులను సంప్రదించి వారి సూచనల మేరకు డిజైన్లను విడుదల చేయాలని నిర్ణయించారు.

మిగతా 2లో



## సీఎం రేవంత్ కు కిషన్ రెడ్డి ఫోబియా

- రాహుల్ పేల్చింది హైడ్రోజన్ బాంబ్ కాదు ఫెయిలైన సీమ టపాకాయ్
- కాళేశ్వరంపై కాంగ్రెస్ జరిపింది స్వల్ప విచారణ మాత్రమే
- సీబీఐ విచారణపైనే నమ్మకం ఉంది
- మావోయిస్ట్ లతో చర్చల కంటే ఆపరేషన్ కగార్ కరెక్ట్
- మీడియా ఇష్టాగోష్టిలో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు

02

## రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాలి

### రాజీనామా తర్వాత బీఆర్ఎస్ లీడర్లు టచ్‌లో ఉన్నారు

- బీఆర్ఎస్‌లో నన్ను ఇబ్బందులు పెట్టారని ప్రజలు భావిస్తున్నారు
- కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచన లేదు. తండ్రి పార్టీ నుంచి సస్పెండైన మొదటి కూతుర్ని నేనే
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు కొత్త పార్టీపై ఎలాంటి ఆలోచన చేయలేదు. అలాగే, కాంగ్రెస్‌లో చేరాలనే ఆలోచనే లేదని క్లారిటీ ఇచ్చారు. శనివారం కవిత జాగృతి ఆఫీసులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనను సంప్రదించలేదన్నారు.

మిగతా 2లో



Gold Jewellery
3% V.A ONWARDS
manepally® Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
Diamonds
₹ 49,950/-
Onwards
E-F / VVS
General Bazar 9912010888 | Punjagutta 7893800555 | Kukatpally 8897387888 | Dilsukhnagar 6309111699 | Chandanagar 8712690020 | Suchitra Circle 8712690030

# ట్రంప్ నిర్ణయం తెలంగాణకు తీవ్రనష్టం

## ట్రంప్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది?

### మంత్రి శ్రీధర్ బాబు ఫైర్.. కేంద్రం వెంటనే స్పందించాలని డిమాండ్



**హైదరాబాద్, మహా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్ 1బి వీసా ఛార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయంతో తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ 1 బి వీసాపై ఛార్జీలను పెంచడాన్ని తెలంగాణ ప్రభుత్వం ఖండిస్తుందన్నారు. భారతదేశానికి నష్టం జరిగేలా అమెరికా నిర్ణయాలు ఉంటున్నాయన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు నడిపిస్తున్న వారికి అమెరికా నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. అమెరికా నిర్ణయాలపై భారత ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నించారు. లక్ష డాలర్లు కట్టాలని అమెరికా రూల్ తెస్తే అమెరికాలో ఇండియా కంపెనీలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. హెచ్ 1బి వీసాల జారీలో మొదటి స్థానంలో ఇండియా, తర్వాత చైనా ఉందన్నారు. ట్రంప్ నిర్ణయాలపై కేంద్రం సైలెంట్ గా ఉండడం సరికాదన్నారు.

అమెరికా నిర్ణయాల వల్ల మన దేశ పౌరులకు నష్టం జరిగినా ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. హెచ్ 1బి వీసా దారులకు తాత్కాలిక ఉపశమనం కలిగే విధంగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అమెరికాలో చాలా మంది ఉన్నారన్నారు. టీసీఎస్ నుంచి లక్ష మంది, విప్రో 80 వేలు, ఇన్ఫోసిస్ 60 వేల మంది అమెరికాలో ఉన్నారన్నారు. ట్రంప్ నిర్ణయం టాలెంట్ కు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం అంటూ అక్కడ వ్యాపారవేత్తలు వ్యతిరేకిస్తున్నారన్నారు. ట్రంప్ నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వం దౌత్యపరంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. దౌత్యపరంగా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోతే ఇండియాకు నష్టం జరుగుతుందన్నారు. ట్రంప్ నిర్ణయం వల్ల తెలుగు రాష్ట్రాలకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా వెళ్లాలనే యువతకు ట్రంప్ నిర్ణయం పెనుభారమని అన్నారు. ట్రంప్ నిర్ణయం వల్ల ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం పడుతుందన్నారు. రియల్ ఎస్టేట్, బంగారం కొనుగోలు, ఇతరుల రంగాల్లో భారం పడుతుందన్నారు. ట్రంప్ నిర్ణయం పట్ల కేంద్రంలోని మోదీ మౌనం వెనుక ఉన్న అంతర్యం ఏంటి? అని ప్రశ్నించారు. మోదీట్రంప్ స్నేహం బాగుందని బీజేపీ నేతలు అంటారని.. మరి నిర్ణయాలు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. చిన్న, మధ్యతరగతి కంపెనీల గురించి కేంద్రం ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు.

# తరతరాలు నిలిచేలా మేడారం అభివృద్ధి

## జాతరను ప్రతిష్టాత్మకంగానిర్వహించాలి: సీఎం రేవంత్

### మేడారం అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష.. 23న క్షేత్రస్థాయి పర్యటనకు ముఖ్యమంత్రి



(మొదటిపేజీ తరువాయి)

మేడారం అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ బాల్ రాం నాయక్ తో పాటు ఉన్నతాధికారులతో సమీక్షించారు.

**23న సీఎం మేడారం సందర్శన..**

మేడారంలో జాతర అభివృద్ధి పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ గిరిజన సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ పూజారులను సంప్రదించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం ఈ నెల 23న మేడారం సందర్శించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్ణయించారు. పూజారుల ఆమోదంతో అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను విడుదల చేయాలని చెప్పారు. జాతర అభివృద్ధి పనులకు సంబంధిత టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆధికారులను ఆదేశించారు. పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని అన్నారు. అమ్మవార్ల గద్దెలను యథాతథంగా ఉంచి సంప్రదాయాలను తూచా తప్పకుండా గౌరవించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని చెప్పారు. ఆలయం పరిసర ప్రాంతాల్లో స్థానిక సంప్రదాయ వృక్షాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అభివృద్ధి ప్రణాళికపై ఈ నెల 23న మేడారంలోనే మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు.

# అంబరాన్ని తాకేలా విజయవాడ ఉత్సవ్

## 286 ఈవెంట్స్ తో వరల్డ్ బిగ్గెస్ట్ ఫెస్టివల్ కార్నివాల్

### ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రులకు శరవేగంగా ఏర్పాట్లు

హెలీకాప్టర్ రైడ్, గ్యాస్ ఎయిర్ బెలూన్స్, ఎగ్జిబిషన్, జలక్రీడలు, సినీ, సాంస్కృతిక ప్రదర్శనలు




**విజయవాడ, మహా:** రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో మైసూర్ తరహాలో విజయవాడ ఉత్సవ్ సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. 286 ఈవెంట్స్‌తో వరల్డ్ బిగ్గెస్ట్ ఫెస్టివల్ కార్నివాల్ని ప్రకటించారు. అగ్రి ఎక్స్ పో నుంచి కూచిపూడి, భరత నాట్యం, డ్రోన్స్ షో ఇలా ఒకటేమి అన్నీ కంటికి కనువిందు చేయనున్నాయి. ఆహార ప్రియులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక స్టాల్స్ పెడుతున్నారు. దసరా ఉత్సవాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఇక్కడ ఉండే విశేషాలను చూయిస్తూనే, పర్యాటకాన్ని ప్రమోట్ చేయనున్నారు.

**11 రోజుల పాటు వేడుకలు..**

ఈ 11 రోజుల వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. కృష్ణా నది తీర ప్రాంతంలోని పున్నమీ ఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానం, ఘంటసాల సంగీత కళాశాల ఇలా మొత్తం ప్రాంతాలను ఈ వేడుకల కోసం ఎంపిక చేశారు. సినీ, సంగీత, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తారు. విజయవాడను పర్యాటకంగా, సాంస్కృతిక కేంద్రంగా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ఉత్సవాలు పెడుతున్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలతో పోల్చితే ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతాలు బెజవాడ పరిసర ప్రాంతాల్లో ఉన్నాయి. హైదరాబాద్ విజయవాడ హైవేకు దగ్గర్లోనే ఫెర్రీ ఘాట్, ప్రసిద్ధి చెందిన కొండపల్లి ఖిల్లా, మూలపాడు నగరం ఉన్నాయి. కొండపల్లి ఖిల్లా, మూలపాడు పార్క్, బెరం పార్కు, భవానీ ఐలాండ్ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే వారికి ఈ ప్రాంతాన్ని టూరిస్ట్ ప్లేస్‌గా చూపించబోతున్నారు.

# భారతీయులపై ట్రంప్ పిడుగు

- ఎన్నారైల లైఫ్ ఒక్కసారిగా తలకిందులు
- హెచ్ -1 బీ వీసా లక్షడాలర్లకు పెంపు
- ఇక అమెరికా ఆశలు వదులుకోవాల్సిందే
- ట్రంప్ ఒక్క సంతకంతో.. టీసీఎస్, ఇన్ఫీ, హెచ్‌సీఎల్‌కు పెద్ద దెబ్బ
- ఐదు కంపెనీలపైనే 11వేల కోట్ల భారం



**మహా:** ఏడాదికి లక్ష డాలర్ల ఫీజును నిర్ణయించారు. అంటే ఈ వీసా స్పాన్సర్ చేసే కంపెనీ ప్రభుత్వానికి ఏటా ఆ సొమ్ము చెల్లించాలి. ఓ కంపెనీ వంద హెచ్ 1బి వీసాలను తన ఉద్యోగులకు ఇస్తే కోటి డాలర్లు చెల్లించాల్సిందే. ఈ ఫీజు ప్రతి హెచ్ 1బి ఉద్యోగికి ప్రతి సంవత్సరం చెల్లించాలి. అమెరికాలో చదువుకుని అక్కడే హెచ్ 1బి వీసా మీద ఉద్యోగాలు పొందే లక్ష్యంతో చాలా మంది వెళ్తారు. ఇప్పుడు చిన్నమధ్యస్థ కంపెనీలు లేదా ఎంట్రీలెవల్ జాబులకు ఈ వీసాను కంపెనీలు స్పాన్సర్ చేయలేవు. హెచ్ 1బిలు ఎక్కువగా టెక్ కంపెనీలు గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటివి ఎక్కువగా స్పాన్సర్ చేస్తాయి. భారతీయ ఐటీ కంపెనీలు టాటా కన్సల్టింగ్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీలకూ సమస్యలు తెచ్చి పెడుతుంది. ట్రంప్ నిర్ణయం ఎంట్రీలెవల్" ఉద్యోగాలకు హెచ్ 1బిలను "అసాధ్యం" చేస్తుంది. గతంలో హెచ్ 1బి ఫీజులు పెరిగినప్పుడు కూడా అప్లికేషన్లు 2030 శాతం తగ్గాయి. ఇప్పుడు లక్ష డాలర్లు అంటే అది మరింత తీవ్రంగా ఉంటుంది. ట్రంప్ టీమ్ చెప్పినట్టు, ఇది "అమెరికన్ వర్కర్లను కాపాడటానికి" ఉద్దేశించినది కావొచ్చు కానీ.. అమెరికాలో అంత స్కిల్డ్ లేబర్ ఉంటే.. ఆయా కంపెనీలు ఇతర దేశాల నుంచి రిక్రూట్ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. ట్రంప్ నిర్ణయం భారతీయ విద్యార్థులకు పెను శాపంగా మారనుంది. స్టూడెంట్ వర్క్ పర్మిట్ నుంచి హెచ్ 1బికు మారడం కష్టమవుతుంది. చాలా మంది కలలు చెదిరిపోతాయి. కంపెనీలు హైసాలరీ రోల్స్ మాత్రమే స్పాన్సర్ చేస్తాయి. హైస్కిల్డ్, హైశాలరీ పొజిషన్లకు మాత్రమే స్పాన్సర్ చేస్తాయి. అమెరికాకు ఎంత నష్టం అని పక్కన పెడితే.. అమెరికాకు వెళ్లడమే లక్ష్యంగా కనీసం కోటి పెట్టి తమ పిల్లలను అమెరికా పంపే తల్లిదండ్రులు ఇప్పుడు ఆలోచించాల్సిందే. రాను రాను అమెరికాలో పరిస్థితులు ఇంకా గడ్డుగా మారుతాయి. అమెరికాకు వెళ్లి చదువుకుని తిరిగి రావాల్సిన పరిస్థితులు ఎక్కువగా ఏర్పడతాయి. 2025 ఏడాదిలో భారత 5 ప్రధాన ఐటీ కంపెనీలు టీసీఎస్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ కలిపి 13,396 హెచ్ 1 వీసాల్ని ఇచ్చాయి. టీసీఎస్ అత్యధికంగా 5,364 వీసాలు జారీ చేయగా.. కాగ్నిజెంట్ (2,493), ఇన్ఫోసిస్ (2004), ఎల్‌టీఐ మైండ్‌ట్రీ (1807), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ (1728) వీసాలతో వరుసగా ఉన్నాయి. అంతకు ముందు ఈ వీసాల కోసం దాదాపు ఏడాదికి అన్నింటికీ కలిపి 13.4 మిలియన్ డాలర్లు ఖర్చు అయ్యేది. ఇది భారత కరెన్సీలో చూస్తే సుమారు రూ. 118 కోట్ల వరకు ఉంటుంది. ఇప్పుడు వీసా వార్షిక ఫీజు పెంపుతో చూస్తే 1.34 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో 11 వేల కోట్లకుపైనే) అవుతుంది.



# లాల్ దాదా సాహెబ్..

- మోహన్‌లాల్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు
- సినీ రంగానికి ఆయన చేసిన సేవలకు కేంద్రం ప్రకటన

**ఢిల్లీ, మహా:** మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికిగానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. సెప్టెంబరు 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు.

# ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశం

### సున్నిత అంశాలపై ఆచితూచి అడుగులు వేయాలి
### అమెరికా హెచ్1బీ వీసాపై స్పందించిన భారత్

**ఢిల్లీ, మహా:** హెచ్ 1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశమని పేర్కొంది. వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది. అయితే, ప్రస్తుతం అమెరికా నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇరుదేశాల ప్రజలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, సున్నిత అంశాలపై విధాన నిర్ణేతలు ఆచితూచి అడుగులు వేయాలని సూచించింది. కొత్త వీసా నిబంధనలతో తలెత్తే ఇబ్బందిని అమెరికా గుర్తిస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.

# సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి ఫోబియా

### రాహుల్ పేల్చింది హైడ్రోజన్ బాంబ్ కాదు ఫెయిలైన సీమ టపాకాయ్
### కాళేశ్వరంపై కాంగ్రెస్ జరిపింది స్వల్ప విచారణ మాత్రమే
### సీబీఐ విచారణపైనే నమ్మకం ఉంది.. మావోయిస్ట్ లతో చర్చల కంటే ఆపరేషన్ కగార్ కరెక్ట్
### మీడియా ఇష్టాగోష్టిలో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు



**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, 50 సార్లు ఢిల్లీకి వెళ్ళిన రేవంత్ ఆఫ్ శెంచరీ పేరుతో ఒక ఉత్సవం జరుపుకుంటే బాగుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సెటైర్లు వేశారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రాంచందర్ రావు రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి, బీజేపీ ఫోబియా పట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో సెంటర్‌పై నెపం వేస్తోందని మండిపడ్డారు. ఫించన్లు రూ. 4 వేలకు పెంపు, రైతు బంధు, మహిళలకు రూ. 2500, యువతులకు స్కూటీలు ఇవన్న కేంద్ర పరిధిలోకి రావన్నారు. ఎన్నికల సందర్భంగా ఈ హామీలను గుప్పించిన రేవంత్ రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. "శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారు" అని ఎద్దేవా చేశారు. కొద్ది రోజుల క్రితం హైడ్రోజన్ బాంబు పేలుస్తానంటే భయపడ్డామని, తాజాగా ఆయన పేల్చింది ఫెయిలైన సీమ టపాకాయ్ అని ఎద్దేవా చేశారు. బోగస్ ఓట్లను కూడా రాహుల్ గాంధీ ఓటు చోరీ అని అంటున్నారని ఫైర్ అయ్యారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ఒక వ్యక్తిని ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతంలో యాడ్ చేస్తే ఓటు చోరీ అని అంటారని చెప్పుకొచ్చారు. తాము కూడా తెలంగాణలో ఓటు చోరీపై చాలా సార్లు ఎలక్షన్ కమిషన్‌ను కలిశామని గుర్తుచేశారు. ఇలాంటి చిన్న విషయం కూడా తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. బోగస్ ఓట్లు వేరు, ఓటు చోరీ వేరని స్పష్టం చేశారు. ఎలక్షన్ ఓటరు లిస్ట్‌లో డిలీట్ చేయాల్సినవి చాలా ఉన్నాయని గుర్తుచేశారు. డిలీట్ చేయమని దరఖాస్తు చేస్తే.. విచారణ చేసి డిలీట్ చేస్తారని తెలిపారు. కాళేశ్వరం అంశంపై ప్రస్తావిస్తూ "సీబీఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సీబీఐ ముందుంది. ఎన్ డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?" అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై జస్టిస్ ఘోష్ జరిపింది కేవలం రూ. 10 వేల కోట్ల అంశంపైనేనని, అసలు ప్రాజెక్టుపై జరగనే లేదన్నారు. కాంట్రాక్టర్ల పాత్రపై కూడా విచారణ జరగాల్సి ఉందన్నారు. "టెర్రరిజం, లెఫ్ట్ టెర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్ట్‌లతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్ట్‌లతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది" అని స్పష్టం చేశారు. గ్రూప్ వన్ విషయంలో అభ్యర్థులు అందరికీ నష్టం జరుగుతోందన్నారు. తెలంగాణలో 13 ఏళ్ల నుంచి గ్రూప్ వన్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో అధికారుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని తెలిపారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఉస్మానియాకి వెళ్లిన రేవంత్‌రెడ్డి రూ.1000 కోట్లు ఇస్తానని చెప్పారని గుర్తుచేశారు. మెస్ బిల్లులు, హాస్టల్స్ మెయింటనెన్స్ లేక విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్‌రెడ్డి అమలు చేయాలని.. కానీ ప్రతిసారీ కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయొద్దని హితవు పలికారు. పాకిస్థాన్, భారతదేశం మధ్య జరిగిన యుద్ధంలో ఎన్ని విమానాలు కూలిపోయాయో చెప్పామంటే ఎలా సాధ్యమని రామచందర్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# మోదీ బలహీన ప్రధాని

### హెచ్1బి వీసాలపై రాహుల్ గాంధీ
### గతంలోనే హెచ్చరించినా మోదీ పట్టించుకోలే..



(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరించారని, ఇవాళ యావద్దేశం ప్రధాని మోదీని ప్రశ్నిస్తోందన్నారు. "ఇదేమీ కొత్త పరిణామం కాదు. 2017 జూలై 5న ఇలాంటి కుట్ర జరుగుతోందని మోదీని రాహుల్ హెచ్చరించారు. ఏదైనా చేయాలని సూచించారు. కానీ మోదీ బలహీన ప్రధాని. అప్పుడు ఏమీ చేయలేదు. ఇప్పుడు కూడా అంతే. దీని ఫలితం ఈరోజు చూడబోతున్నాం. లక్షలాది మంది దేశ యువత నష్టపోనున్నారు. ట్రంప్ ప్రతిరోజూ అవమానిస్తూనే ఉన్నారు. కానీ మోదీ సైలెంట్‌గా ఉండిపోతున్నారు. ట్రంప్ లయర్ అని పార్లమెంటులో చెప్పాలని మోదీకి రాహుల్ ఒక అవకాశం ఇచ్చారు. ఆయన ఆ మాట చెప్పి ఉంటే యావద్దేశం ఆయన వెనుకే ఉండేది. ఇవాళ యావద్దేశం మోదీని ప్రశ్నిస్తోంది' అని పవన్ ఖేరా అన్నారు.

**ఒక పద్ధతి ప్రకారమే జరుగుతోంది..**

భారతదేశంపై ఒక పద్ధతి ప్రకారం అమెరికా పట్టు బిగిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారీ ఆరోపించారు. హెచ్ 1బి వీసాపై ఇప్పుడు జరుగుతున్నది యాదృచ్ఛికం కాదన్నారు. వరుస పరిణామాలను గమనిస్తే.. పాకిస్థాన్ ప్రేరేపణతోనే యూఎస్ ముందుగానే కాల్పుల విరమణ ప్రకటన చేసిందన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌కు వైట్‌హౌస్‌లో ఆతిథ్యం ఇచ్చారని, ఆ తర్వాత భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారని పేర్కొన్నారు. యూఎస్ ఆశీర్వాదం లేకుండా సౌదీపాకిస్థాన్ రక్షణ భాగస్వామ్యం కుదిరే అవకాశం ఎంతమాత్రం లేదని తివారీ అన్నారు. ఒక పద్ధతి ప్రకారం భారత్‌తో అమెరికా కయ్యానికి కాలు దువ్వుతోందని పేర్కొన్నారు.

# ట్రంప్ మన శత్రువు

## అమెరికాపై ఆధారపడొద్దు..

### భారత్‌నే బలంగా మార్చుకుందాం..
### ఆత్మాభిమానంతో బతుకుదాం
### హెచ్ 1బి వీసాలపై మోదీ సంచలన రియాక్షన్



(మొదటిపేజీ తరువాయి)

విపరీతంగా పెరిగిపోయాయి. ఈ ఆందోళనల నేపథ్యంలో ప్రధాని మోదీ హెచ్ 1బి వీసా లపై అమెరికా విధించిన లక్ష డాలర్ల రుసుముపై స్పందించారు. విదేశాలపై ఆధారపడడం అన్నింటి కన్నా పెద్ద శత్రువు అని అన్నారు. మనమంతా కలిసి ఆ శత్రువును జయించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటి నుంచో చెబుతున్నానని గుర్తు చేశారు. విదేశాలపై ఆధారపడితే మనం ఫెయిల్ అవుతామన్నారు. భారత్‌ను బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలన్నారు. ఆత్మాభిమానంతో బతుకుదామని భారతీయులకు పిలుపునిచ్చారు. 140 కోట్ల మంది భవిష్యత్‌ను ఇతర దేశాల మీద వదిలేయబోమన్నారు.

# రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇదే సమయంలో తనతో టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్టు చాలా పెద్దది అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ నాపై బీఆర్ఎస్ సోషల్ మీడియా దాడి చేస్తోంది. బీఆర్ఎస్‌లో అందరూ నన్ను ఇబ్బందులు పెట్టారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారు. నా రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇచ్చాను. స్పీకర్‌కు ఫోన్ చేసి కూడా ఆమోదించమని అడిగాను. అవసరమైతే మళ్ళీ రాజీనామా లేఖను పంపిస్తాను. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీలు వస్తే స్వాగతిస్తాను. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీలు పెట్టుకునే హక్కు ఉంది. నాకు కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచన లేదు. తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని నేనే.

**నాకు కాంగ్రెస్‌లో చేరాలనే ఆలోచనే లేదు..**

కాళేశ్వరం విషయంలో తప్ప హరీశ్ రావుపై వేరే కోపం లేదు. ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అన్నీ అర్థమవుతాయి. చాలా విషయాల్లో హరీశ్ రావు తనకు సంబంధం లేదన్నారు. అంతా కేసీఆర్ నిర్ణయమే అన్ని హరీశ్ చెప్పినట్టు నివేదికలో ఉంది. వివిధ శాఖల ఫైల్స్ నేరుగా కేసీఆర్‌కు వెళ్తున్నాయి.. ఇది చూసుకోవాలని 2016లోనే కేటీఆర్‌కు సూచించాను. రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాలి. నేను రాజీనామా చేసిన తర్వాత.. నాతో టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్టు పెద్దదిగానే ఉంది. సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు బయటకు వస్తాయి. మళ్లీ అధికారంలోకి వచ్చే అర్హత కాంగ్రెస్‌కు లేదు. నాకు కాంగ్రెస్‌లో చేరాలనే ఆలోచనే లేదు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను సంప్రదించలేదు. అందరం కలిసి బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేయాలి. బీసీ రిజర్వేషన్లను సాధించుకోవాలి. బీసీల కోసం కోట్లాడుతున్నాం.. ముందు రిజర్వేషన్లను సాధించుకుందాం. సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైంది. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలి. ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించింది. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణా నదిలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదు' అని ఘాటు విమర్శలు చేశారు.



# కేంద్రం, రాష్ట్రాల్లోనూ జెన్ జెడ్ ఉద్యమాలు తప్పవు!

- జెన్‌జీ సోషల్ మీడియా యాక్టివిజం హెచ్ సీయూను కాపాడింది
- ప్రపంచం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. మోదీ మతం మత్తులో ముంచుతున్నాడు
- ఎన్డీటీవీ యువ సదస్సులో మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు




**ముంబై, మహా:** యువత ఆకాంక్షలను విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్‌మసీద్, ఎవరు ఏం తింటున్నారు? ఎవరేం కట్టుకుంటున్నారు అనే అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధాని నరేంద్ర మోదీ విజయం సాధించారని ఎద్దేవా చేశారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను ప్రధాని మోదీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి దేశాలతో పోటీపడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలి కానీ మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని హితవు పలికారు. శనివారం ముంబైలో జరిగిన "ఎన్డీటీవీ యువ 2025 ద ముంబై ఛాప్టర్ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. జెన్ జెడ్ ఆలోచనలు, దేశ యువత ఆకాంక్షలు, ప్రభుత్వాల పాత్ర అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత యువతరం (జెన్ జీ) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కావద్దని, సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. జెన్ జెడ్ శక్తిని తక్కువ అంచనా వేయద్దని పాలకులను ఆయన హెచ్చరించారు.

**ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే..**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల అటవీ భూమిని అమ్మాలని ప్రయత్నిస్తే, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అద్భుతంగా పోరాడి ప్రభుత్వ మెడలు వంచారని పేర్కొన్నారు. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ భూముల విక్రయాన్ని నిలిపివేసిందని, ఇదే జెన్‌జీ పవర్ అన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని.. రాజకీయాలు మీ భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, మీరే రాజకీయాలను ఎందుకు నిర్ణయించలేరు? అని యువతకు కేటీఆర్ పిలుపునిచ్చారు.ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారత్ మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందన్నారు కేటీఆర్. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానమే. అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు. కానీ 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లు అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగింది. నేడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లకు చేరితే మనది కేవలం 2,700 డాలర్లే అన్నారు. చైనా అమెరికా, యూరప్‌లతో పోటీపడితే, భారత్ మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతోంది" అన్నారు. అణుబాంబు దాడితో నాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించింది. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా ఆ దేశం కుంగిపోలేదు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగింది.

# మహిళా శక్తికి ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తాం

## మహిళలు వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదు

### గత పది సంవత్సరాలు మహిళా సంఘాలను పట్టించుకున్న నాథుడు లేడు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మహా :** మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని అత్యంత శక్తివంతులుగా ఎదిగేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ నగరానికి సంబంధించి 63 లక్షల మంది సభ్యులు ఉంటే జిహెచ్ఎంసి పరిధిలో 30 సర్కిళ్ళలో 50,764 సంఘాల్లో 5,09,957 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈ సంఖ్యను రాబోయే రోజుల్లో గణనీయంగా పెంచుతామన్నారు. మెప్మా ద్వారా శనివారం 41.51 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మొత్తం చెక్కు రూపంలో అందజేస్తున్నామని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 8,130 మంది మహిళలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారని వివరించారు. హైదరాబాద్ పట్టణంలో పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన అనేక కుటుంబాలు భర్తతోపాటు భార్య ఏదో ఒక చిరు వ్యాపారం చేస్తూ కుటుంబానికి అండగా నిలబడుతున్నారని తెలిపారు. మీరు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గర పది రూపాయల వడ్డీకి పెట్టుబడులు తెచ్చుకుంటున్నారు వీరు చేసిన వ్యాపారం వడ్డీలు కట్టడానికే సరిపోతుందన్నారు. ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయిస్తే ప్రతిపక్షాలు, కొద్ది మంది వ్యక్తులు ఇది సాధ్యమేనా అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు. వారందరి అంచనాలు తలకిందులు చేస్తూ మొదటి సంవత్సరమే 21,632 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం రికార్డు సృష్టించామని, ఇది మా సంకల్పబలమన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు పెట్టుబడుల కోసం ఏ వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు, మీ శ్రమ వృధా కాదు, డ్వాక్రా సంఘాల్లో ఎంతమంది సభ్యులుగా చేరాలనుకుంటే వారందరినీ చేర్చుకుంటామన్నారు. హైదరాబాద్ మహానగరంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా గత పది సంవత్సరాలు వడ్డీ లేని రుణాల అంశాన్ని, మహిళా సాధికారతను గాలికి వదిలేశారన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభించిందని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో హైదరాబాదులో ఖరీదైన శిల్పారామంలో మహిళలు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా వద్ద వంద దుకాణాలను ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తుందని, ఇప్పటికే 150 బస్సులు లీజుకు ఇప్పించామని, మరో 450 బస్సులు త్వరలోనే లీజుకు ఇప్పించే కార్యక్రమం జరుగుతుందన్నారు. మహిళలను మహాలక్ష్ములుగా చూడాలన్నదే ప్రభుత్వం ఆలోచన అందుకే వారు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని డిప్యూటీ సీఎం తెలిపారు. పిల్లలను బడికి పంపడం వైద్యం కోసం ఆసుపత్రికి, గుడికి ఇలా ఏ అవసరం కోసం అయినా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. ఇది ఉచితంగా జరిగే కార్యక్రమం కాదు ఇప్పటి వరకు 222.50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు వారి పక్షాన అందుకు సంబంధించిన 7,422 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణాలతో మహిళలకు ఈ రాష్ట్రంలో 7,000 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఆదా అయ్యాయన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఏ కార్పొరేట్ ఆసుపత్రిలోనైనా పది లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకునే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో 50 రూపాయలు పలుకుతున్న సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా అందజేస్తుందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం, రేషన్ కార్డుల్లో పేర్ల మార్పు కోసం పది సంవత్సరాలుగా తిరిగి తిరిగి అలసిపోయారని, ప్రజా ప్రభుత్వం రాగానే కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు పేర్ల మార్పులు చేర్పులు చేపట్టిందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. పేదల పక్షాన రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు నెల నెలా కరెంటు బిల్లులు చెల్లిస్తుందని తెలిపారు.

# నాపై నమోదైంది అక్రమ కేసు

## ఏపీ ఎంపీ సీఎం రమేశ్ పై విరుచుకుపడ్డ గ్యాదరి కిషోర్

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయి

**హైదరాబాద్, మహా :** బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ పై బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై సీఎం రమేశ్ అక్రమంగా పోలీసు కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రమేశ్ చేసిన అసత్య ఆరోపణలను తాను ఖండించినందుకే కక్షపూరితంగా ఈ చర్యకు పాల్పడ్డారని కిశోర్ విమర్శించారు. "సీఎం రమేశ్ ఒక రాజకీయ వ్యభిచారి. ఆయన కేటీఆర్ గురించి అసత్య ఆరోపణలు చేస్తే, నేను వాటిని ఖండిస్తూ మాట్లాడాను. ఆ కారణంగానే జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో నాపై అక్రమ కేసు బనాయించారు" అని తెలిపారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై తమ పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఇలాంటి కేసులకు తాను భయపడబోనని గాదరి కిశోర్ స్పష్టం చేశారు. "బీజేపీ, కాంగ్రెస్ కలిసి ఎన్ని కేసులు పెట్టినా మేం భయపడే ప్రసక్తే లేదు. మా పార్టీ నాయకుల గురించి ఎవరైనా పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేస్తే, వారు ముఖ్యమంత్రి అయినా, ఎంపీ అయినా సరే.. కచ్చితంగా తిప్పికొడతాం" అని ఆయన హెచ్చరించారు. రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు.



**సీఎం రమేశ్ ఫిర్యాదు**

గాదరి కిశోర్‌పై అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ గతంలో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను దూషిస్తూ మాట్లాడారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులు గాదరి కిశోర్‌కు ఇటీవల నోటీసులు ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. పోలీసుల నోటీసుల నేపథ్యంలో ఆయన శనివారం విచారణకు హాజరయ్యారు.

# బీసీలపై కవితది కపట ప్రేమ

## మల్లన్నను కొంత వరకు నమ్మొచ్చు.. కాంగ్రెస్ నేత మధుయాష్కీ

**హైదరాబాద్, మహా :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీల కోసం కొట్లాడటం ఏంటని ప్రశ్నించారు. తీన్మార్ మల్లన్నను ప్రజలు కొంతవరకు నమ్మే అవకాశముంది కానీ కవితను నమ్మరన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నాటకం నుంచి కవిత బయటకు వచ్చిందని తెలిపారు. కవిత ఇన్ని సంవత్సరాల తర్వాత బీసీల గురించి ఎందుకు మాట్లాడుతోందని ప్రశ్నించారు. శనివారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన మధు యాష్కీ మీడియాతో చిట్ చాట్ చేశారు మధు యాష్కీ గౌడ్ విమలక్కపై కక్షతో హైదరాబాద్‌లో ఎక్కడ ఇల్లు కిరాయికి ఇవ్వకుండా కవిత చేసిందని మండిపడ్డారు. విమలక్క పార్టీ పెడితే ప్రజలు మద్దతిస్తారని, కవిత పెడితే ఎందుకు మద్దతిస్తారన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని పదేళ్ళు దోచుకుంది దాచుకోవడానికే కవిత జాగృతి పెట్టిందని విమర్శించారు. గతంలో రైతు కుటుంబాలను ఆదుకుంటామని కవిత డబ్బులు వసూలు చేశారని మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతారనే తెలిసి బీఆర్ఎస్ నాయకులు ఇప్పటి నుంచే సాకులు వెతుకున్నారని విమర్శించారు. కవిత శవాల మీద పేలలు ఏరుకునే రకమని



ఆక్షేపించారు. బీసీ నేత అయినంత మాత్రానా బీసీ అని చూడరని చెప్పుకొచ్చారు. వేరే వర్గాల వాళ్లు బీసీల కోసం కొట్లాడుతామంటేనే ఒప్పుకోవడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో తర్వాత వచ్చే ముఖ్యమంత్రి ఎవరనే చర్చ అవసరం లేదన్నారు. దేశంలోనే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అద్భుతంగా పని చేస్తున్నారని కితాబిచ్చారు. వేరే రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి రమ్మని రేవంత్‌రెడ్డిని పిలుస్తున్నారంటే ఆయన పాలన ఎంత బాగుందో అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర విభజన వల్ల మోసపోయింది వీకర్ సెక్షన్ అని అంటూ ఆ సెక్షన్‌కి రేవంత్ రెడ్డి చాంపియన్‌గా మారారన్నారు. తర్వాత ముఖ్యమంత్రి ఎవరనే చర్చ జరిగితే ప్రభుత్వంలో అస్థిరత ఉందని ప్రజలు అనుకుంటారన్నారు. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తర్వాత ప్రధాని ఎవరని ఒక కీలక తెలుగు నేత సోనియా గాంధీని అడిగితే చెంపలు పగలకొట్టినంత పని చేశారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ఎవరి వెనక ఉండరు ముందుండి నడుస్తారన్నారు. రేవంత్‌రెడ్డి ఫ్రంట్ ఫుట్ బ్యాటింగ్ చేస్తారని మధుయాషఅకీ గౌడ్ వ్యాఖ్యానించారు. 'మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మోదీ ప్రభుత్వానిది మెతక వైఖరి అని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి ఇవ్వమని బీజేపీ నేతలు పదేపదే అడిగారని గుర్తు చేశారు. రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయిస్తే రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నారని అన్నారని పేర్కొన్నారు. సీబీఐ ఈ కేసులో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని నమ్ముతున్నామన్నారు. మా తదుపరి పోటీ బీజేపీతోనే అని అంటూ బీజేపీ సీక్రెట్‌గా తెలంగాణలో పని చేస్తోందన్నారు. బీజేపీ, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తో కుమ్మక్కు అయ్యి చంద్రబాబును అరెస్ట్ చేసిందని బాంబు పేల్చారు. కేసీఆర్‌తో బీజేపీ కుమ్మక్కు అయిందని, కేసీఆర్‌ను కాళేశ్వరం కేసు నుంచి తప్పించే అవకాశం ఉందన్నారు. రిజర్వేషన్లకు రాహుల్ గాంధీ వ్యతిరేకం కాదని, సంపద సమానంగా పంచట్లేదనే మా ఆవేదన అని మధు యాష్కీ గౌడ్ పేర్కొన్నారు.






WEEKEND ANALYSIS
వీకెండ్ అనాలసిస్

# తొక్కుకుంటూ పోవడమే

**తెలంగాణ రాజకీయాలపై జూబ్లిహిల్స్ ప్రభావం స్పష్టంగా ఉండనుంది. జూబ్లిహిల్స్ బిఆర్ఎస్ సిట్టింగ్ సీటు కాగా, ఇది కాంగ్రెస్ గెలిస్తే బిఆర్ఎస్ పై ఆధిపత్యం సాధించడంతో పాటు వచ్చే స్థానిక ఎన్నికలకు, జీహెచ్ఎంసి ఎన్నికలకు బూస్టర్ లా పనిచేస్తుంది. తేడాకొడితే వివిధ రకాల ప్రయోజనాలు ఆశించి దక్కనివారు అధికారపార్టీలో స్వరం పెంచే అవకాశాలున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో సున్నా ఫలితాల తర్వాత ఈ సీటు గెలుచుకోవడం బిఆర్ఎస్ కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పెద్ద సవాల్. కిషన్ రెడ్డి పార్లమెంట్ పరిధిలోని ఓ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నిక గెలుపు ఓటములు ఆయనపైనా ప్రభావం చూపనున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలకు జూబ్లిహిల్స్ బై పోల్ ఓ లిట్మస్ టెస్ట్.**

- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్ పై ఫుల్ ఫోకస్ పెట్టారు. తెలంగాణ ప్రభుత్వం రాబోయే విజన్ డాక్యుమెంట్ ను భవిష్యత్‌లో రాష్ట్ర అభివృద్ధి బ్లూప్రింట్ గా భావిస్తోంది. తెలంగాణలోని అన్నిరంగాల సమగ్రప్రగతికి సంబంధించిన కార్యాచరణను ఇందులో పొందుపరిచి ముందుకు సాగాలని సీఎం రేవంత్ వ్యూహంగా ఉంది. అయితే దీనికి ఆర్థికవనరులు, ప్రజల నుండి ఎంతమేరకు సహకారం లభిస్తుందన్నదానిపైనే దీని విజయం ఆధారపడి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో ఇది నిజంగా గేమ్ ఛేంజర్ అవుతుందన్న అభిప్రాయం సీఎం సన్నిహితవర్గాల్లో ఉంది. ఐటీ, హైటెక్ సిటీ తర్వాత ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు తెలంగాణను ముందుకు తీసుకెళ్లే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి. అయితే సరైన కార్యాచరణ లేకుంటే కాళేశ్వరం, డబుల్ బెడ్ రూం ఇళ్ల లాంటి గత ప్రాజెక్టులు ఎలా విమర్శలకు గురయ్యాయో... ఇవీ విమర్శలకు గురయ్యే ప్రమాదముంది.

"హైదరాబాద్‌కి ప్రత్యామ్నాయం... భవిష్యత్ మెట్రో సిటీ" అని ప్రభుత్వం చెప్పే ఫ్యూచర్ సిటీ కాన్సెప్ట్ హాట్ టాపిక్ గా ఉంది. ఫ్యూచర్ సిటీ ని ఫ్యూచర్ లేని సిటీగా కేటీఆర్ ఎద్దేవా చేస్తున్నారు. అయితే హైదరాబాద్ కు ఉన్న భౌగోళిక అనుకూలతల రీత్యా ఫ్యూచర్ సిటీ పురోగమనం ఖాయమన్న అంచనాలు పారిశ్రామికవర్గాల్లో ఉన్నాయి. రాజకీయంగా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు సేఫ్ గేమ్ ఆడారు. కానీ డిసెంబర్ తర్వాత పెద్ద నిర్ణయాలు తీసుకుంటారనే మాటలు వినిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణ, కొత్త ప్రాజెక్టుల ఆరంభం, పార్టీ రీషఫుల్ – అన్నీ కూడా రేవంత్ "గేర్ మార్చడం"లో భాగంగా చకచకా జరుగుతాయన్న చర్చలు వినబడుతున్నాయి.

జూబ్లీహిల్స్ బైపోల్ తర్వాత రాజకీయ మార్పులు ఖాయంగా కనిపిస్తోంది. ఏ ఎన్నిక జరిగినా దాని తాలూకు రాజకీయ పరిణామాలు చర్చలు, విమర్శలు, విజయం తాలూకు వైబ్రేషన్స్, ఓటమి తాలూకు నైరాశ్యం పార్టీ కేడర్ పై బలంగా ఉంటుంది. జూబ్లీహిల్స్ బైపోల్ ఎన్నికపై ఒక్క జూబ్లీహిల్స్ ప్రజలే కాదు రెండు తెలుగురాష్ట్రాల్లోనూ ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ రాజకీయాలను ఈ జూబ్లీహిల్స్ బైపోల్ తీవ్రంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన రెండేళ్ళ తర్వాత ఈ జూబ్లీహిల్స్ బైపోల్ రాగా, రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజానాడికి, స్పందనకు దీనిని ఒక కొలమానంగా చూడడం సహజం. ఇది బిఆర్ఎస్ సిట్టింగ్ సీటు అయినా.. అధికార కాంగ్రెస్ పార్టీకి గెలుపు అనివార్యం. ఓటమి తర్వాత పార్టీలో పదవులు, కాంట్రాక్టులు, ఇతరత్రా ప్రయోజనాలు ఆశించిన వారు.. కందువాలు దులుపుకుని బయటకు రావడం, గొంతెత్తడం సర్వసాధారణంగా జరుగుతుంది. ముఖ్యమంత్రిని చిరాకు పరచడానికి కూడా కాచుకుని కూర్చున్న నేతలు ప్రయత్నాలు చేయడానికి ఓ గడ్డిపరకో, గుండుసూదో అవుతుంది. అందుకే అలాంటి చర్చకు ఆస్కారం లేకుండా, లేవాలని చూసే గొంతులు, చిరాకు పడలేని ఎదురు చూసే కళ్ళకు ఆ కోరిక నెరవేరకుండా ఉండాలంటే సీఎం రేవంత్ దీనిని సీరియస్ గా తీసుకుని గెలుపు భారం మీదేసుకోవాలి. జూబ్లీహిల్స్ బైఎలక్షన్ కేవలం ఒక సీటు పోరు కాదు... ఇది రాబోయే పొలిటికల్ వేవ్ కు ఒక వే.

ఇక్కడ కాంగ్రెస్ గెలిస్తే – రేవంత్ లీడర్‌షిప్ మరింత బలపడుతుంది. రేవంత్ కు ఎదురులేదు. లోక్ సభలో గుండుసున్నా తర్వాత బిఆర్ ఎస్ కు ఓ విజయం ఆ పార్టీకి అత్యవసరం. లోక్ సభ ఎన్నికలలో ఒక్క సీటు కూడా సాధించని బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ ఓడితే ఆ పార్టీకి తీరని షాకే. కోలుకోవడానికి సమయం పడుతుంది. కార్యకర్తల ధైర్యం దెబ్బతింటుంది. బిఆర్ఎస్ ను దెబ్బతీయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తతతో వ్యవహరిస్తున్నారు. జూబ్లిహిల్స్ బిఆర్ఎస్ సిట్టింగ్ సీటు కాగా, ఇది కాంగ్రెస్ గెలిస్తే బిఆర్ఎస్ పై ఆధిపత్యం సాధించడంతో పాటు వచ్చే స్థానిక ఎన్నికలకు, జీహెచ్ఎంసి ఎన్నికలకు బూస్టర్ లా పనిచేస్తుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అనూహ్య పరాజయం పాలైన తర్వాత, సిట్టింగ్ ఎమ్మెల్సీని కోల్పోయిన తర్వాత ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీకి అవసరం. జూబ్లిహిల్స్‌లో కూడా ఆ పరిస్థితి రావొద్దని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారు.

### కేటీఆర్ కు జూబ్లిహిల్స్ సవాల్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బైపోల్‌లో కాంగ్రెస్ ఒక హై వోల్టేజ్ డ్రామా సృష్టించింది. అదే మోడల్ ఇప్పుడు జూబ్లిహిల్స్‌లో రిపీట్ అవుతుందా? లేక ఇతర పార్టీలే ఈసారి కాలరెగరేస్తాయా అన్నది కీలకం. అదే మ్యాజిక్ రిపీట్ చేస్తే ఈ మూడేళ్ళు కాంగ్రెస్ కు ఎదురులేదు.

ఈ ఎన్నిక ఫలితంతో ఒక వైపు రేవంత్ భవిష్యత్ ఇమేజ్, మరోవైపు బీజేపీ అగ్రెసివ్ స్ట్రాటజీ, ఇంకా బీఆర్ఎస్ రీఎంట్రీ ఛాన్స్ కూడా ముడిపడి ఉన్నాయి. అందుకే ఈ సీటు ప్రధానరాజకీయపార్టీలకు "పొలిటికల్ లిట్మస్ టెస్ట్"గా మారింది. బిఆరెస్ సీనియర్ ఎమ్మెల్యే మాగంటి గోపినాధ్ మరణం తో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమయ్యింది. బిఆరెస్ నుండి మాగంటి గోపినాధ్ భార్య కు టికెట్ ఖరారు అయ్యింది. తను కూడా ప్రచారం చేస్తుంది బిఆరెస్ పార్టీకి జూబ్లీహిల్స్ లో విజయం తప్పని సరి. లేకపోతే పార్టీ ఇంకా నష్టపోయే అవకాశం ఉంటది. లోక్ సభ ఎన్నికల్లో ఒక్క సీటు రాకపోవడం తో చాలా డామేజి జరిగింది. ప్రభుత్వం మీద వ్యతికేకత కలిసి వస్తుందని అపార్టీ నేతలు బలంగా నమ్ముతున్నారు. కేటీఆర్ ఇంచార్జి గా వ్యవహారిస్తున్నారు. ఇక్కడ బిఆర్ఎస్ గెలవక పోతే కేటీఆర్ ఛరిస్మాపై కూడా ప్రభావం పడుతుంది. ఇక బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించాక జరుగుతున్న తొలి ఎన్నిక ఇది. బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు కు ఇది సవాలే. బీజేపీ అభ్యర్థి ని గెలిపిస్తే ఆయనకు తిరుగు ఉండదు... ఓడినా ఓట్ల శాతం పెంచుకుంటే ఆయన పరువు నిలబడుతుంది. కిషన్ రెడ్డి పార్లమెంట్ పరిధిలో జరిగే ఎన్నిక ఇది. ఓడితే ఆయన ప్రతిష్టకూ మచ్చే. లోక్ సభ ఎన్నికల్లో ఇక్కడ బిజెపి రెండోస్థానంలో నిలిచింది. మూడోస్థానానికి పడిపోతే.. ఈ పార్టీ లోక్ సభకే కానీ అసెంబ్లీకి కాదన్న ముద్ర బలంగా పడుతుంది. కిషన్ రెడ్డి, రామచంద్రరావులు దీనిని అధిగమించడంపైనే భవిష్యత్ లో పార్టీ విస్తరణ, స్థానిక విజయాలు ఆధారపడి ఉంటాయి.

దమ్ముంటే కాళేశ్వరం పై విచారణను సీబీఐకి అప్పగించండి అంటూ బీజేపీ కీలక నేతలు సవాళ్ళు విసిరారు. తొడలు కొట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా సీబీఐని విచారణ చేపట్టమని లేఖ రాసిన తర్వాత అటు విచారణ లేదు ఇటు నేతల నోటి నుండి మాట లేదు. రాష్ట్ర రాజకీయాల్లో ఇది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ నేతలు డిమాండ్ చేసిందే.. రాష్ట్రప్రభుత్వం చేసింది. అయినా విచారణలు లేకుంటే లిక్కర్ స్కాం లో డ్యామేజ్ జరిగిన తరహాలో కాళేశ్వరం డ్యామేజ్ కు బీజేపీ సిద్ధంగా ఉండాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. గతంలో ఫార్ములా కేసులోనూ ఈడి రంగప్రవేశం చేసింది. అయితే చేసిందేమీలేదన్న ఆరోపణలున్నాయి. ఈ తాత్సారం చివరకు కేంద్ర సర్కారుకు, బీజేపీకి రాజకీయ ఇబ్బందులు తెచ్చే పెట్టే అవకాశం ఉందన్న వాదనలు వినబడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చిన కవిత హరీష్ , సంతోష్ రావులు కేంద్రంగా ఆరోపణల బాంబులు విసురుతోంది. సంతోష్ తమను కేసీఆర్ ను కలవనీయకపోవడం వల్లే ఓడిపోయామని చాలామంది మాజీలైన ఎమ్మెల్యేలు చెబుతుంటారు. సంతోష్ టానిక్, గ్రీన్ ఛాలెంజ్ మతలబులన్నీ ప్రజల కళ్ళముందు ఉన్నవే. కేసీఆరే ప్రాణమనుకున్న నాయకుడు వ్యక్తిగత ఇమేజ్ కోసం తపించడం వెనుక ఉద్దేశం బిఆర్ఎస్ క్యాడర్ చదివిన పుస్తకం. అందుకే సంతోష్ పై కవిత చేసిన విమర్శలకు ఎక్కడా స్పందన కనిపించడం లేదు. బతుకమ్మ తో సాంస్కృతిక విప్లవానికి నాంది పలికిన కవిత తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం. కవిత భవిష్యత్ రాజకీయ అడుగులపై రాజకీయవర్గాలతో పాటు ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది. రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ పోవడమే అంటూ కవిత చేసిన వ్యాఖ్యలు భవిష్యత్ పై బలమైన వ్యూహంతో ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ఈ వారంలోనే తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార పార్టీ ప్రకటించారు. తెలంగాణ రాజకీయాల్లో మరికొన్ని కొత్త పార్టీలు పుట్టుకొచ్చే అవకాశాలున్నాయి. రాజకీయం, అధికారం ఎవరికీ పేటెంట్ కాదు. వారు పోతే వీరు కాదు. ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా సరైన పంథాతో పనిచేసిన వారికి ప్రజల ఆశీర్వాదం లభిస్తుంటాయి. ప్రజలు ప్రతి ఒక్కరినీ గమనిస్తూనే ఉంటారు.




## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

## ఆ ఐదు దిగ్గజకంపెనీలకు

# కోలుకోలేని షాక్

భారతీయులకు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఇది దిగ్గజ ఐటీ కంపెనీలకు పెను సవాలుగా మారింది. సాధారణంగా.. అమెరికాలోని కంపెనీలు.. విదేశాల నుంచి నిపుణుల్ని ఉద్యోగాల్లో నియమించుకునేందుకు హెచ్ 1బీ వీసా జారీ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఒక్కో ఉద్యోగిపై ఇదివరకు 1000 డాలర్లు (రూ. 88 వేల వరకు) చెల్లించగా.. ఇప్పుడు దానిని లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అంటే ఇప్పుడు ఒక్కో ఉద్యోగిపై ఏకంగా రూ. 88 లక్షలకుపైనే ఏడాదికి చెల్లించాల్సి వస్తుంది. ఇది అమెరికా కేంద్రంగా పనిచేసే.. భారత దిగ్గజ ఐటీ కంపెనీల లాభాలకు గండి కొట్టనుంది. యూఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం చూస్తే.. 2025 ఏడాదిలో భారత 5 ప్రధాన ఐటీ కంపెనీలు టీసీఎస్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ కలిపి 13,396 హెచ్1 వీసాల్ని ఇచ్చాయి. టీసీఎస్ అత్యధికంగా 5,364 వీసాలు జారీ చేయగా.. కాగ్నిజెంట్ (2,493), ఇన్ఫోసిస్ (2004), ఎల్‌టీఐ మైండ్‌ట్రీ (1807), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ (1728) వీసాలతో వరుసగా ఉన్నాయి. అంతకుముందు ఈ వీసాల కోసం దాదాపు ఏడాదికి అన్నింటికీ కలిపి 13.4 మిలియన్ డాలర్లు ఖర్చు అయ్యేది. ఇది భారత కరెన్సీలో చూస్తే సుమారు రూ. 118 కోట్ల వరకు ఉంటుంది. ఇప్పుడు వీసా వార్షిక ఫీజు పెంపుతో చూస్తే 1.34 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో 11 వేల కోట్లకుపైనే) అవుతుంది. అంటే ఒక్కో కంపెనీపై అదనంగా భారీగా భారం పడుతుందని చెప్పొచ్చు. ఈ 5 కంపెనీల మొత్తం నికర లాభం.. కిందటి ఆర్థిక సంవత్సరంలో 13.7 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది భారత కరెన్సీలో సుమారు రూ. 1.20 వేల కోట్ల వరకు ఉంటుంది. అంటే.. వీసా ఫీజు పెంపుతోనే ఆయా కంపెనీల లాభాల్లో దాదాపు 10 శాతం వరకు కరిగిపోనుంది. దీంతో.. భారత దిగ్గజ ఐటీ కంపెనీలు.. తమ వ్యాపార వ్యూహాల్ని మార్చే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ముఖ్యంగా వీటిని తగ్గించే అవకాశం ఉంది. భారతీయులకు ఉద్యోగ అవకాశాలు తగ్గించే అవకాశాలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. ఇక్కడ ప్రధానంగా .. ట్రంప్ నిర్ణయాలతో భారత ఐటీ కంపెనీలు ఎప్పటినుంచో హెచ్1బీ వీసాలపై ఆధారపడటం తగ్గించాయని.. అమెరికన్ కంపెనీలే ఇప్పుడు అతిపెద్ద స్పాన్సర్లుగా ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నిబంధనల వల్ల యాపిల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి దిగ్గజ టెక్ కంపెనీలు ప్రభావితం అవుతాయని భావిస్తున్నారు.






## ఆటపాటలతో బతుకమ్మ వైభవంగా జరుపుకోవాలి

### రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ పండుగ శుభాకాంక్షలు

హైదరాబాద్, మహా: తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అని అన్నారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం.. శారీరక దృఢత్వం..




**భూపాలపల్లి, మహా;** భూపాలపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం లో డబ్ల్యూ పిఎస్& జిఏ 26వ వార్షిక క్రీడ పోటీలలో భాగంగా శనివారం లాన్ టెన్నిస్ పోటీలను ఏరియా సర్వే అధికారి శైలేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్వే అధికారి శైలేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ... క్రీడలు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన క్రీడలు ఆరోగ్యానికి, శారీరక దృడాత్వానికి పట్టుదలకి ,దారితీసే మంచి మార్గం అన్నారు. మనం క్రీడల ప్రాముఖ్యతను మనస్పూర్తిగా గ్రహించి, పిల్లల నుండి పెద్దల వరకు అందరం క్రీడలను భాగస్వామ్యం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలన్నారు. క్రీడలు మన దేశ ఐక్యతను, సామాజిక సాంస్కృతిక విలువలను కూడా పెంపొందిస్తాయని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ఈ క్రీడా స్ఫూర్తితో ప్రయాణం సాగిస్తూ తమ శారీరక, మానసిక శక్తిని, వెలువరించి, ఈ సందర్భంగా నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ క్రీడల ప్రోత్సాహానికి, యువ ఉద్యోగులలో ప్రతిభను వెలికితీసి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి పి.శ్రవణ్ కుమార్ , స్పోర్ట్స్ సూపర్వైజర్, పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, జనరల్ కెప్టెన్ మెడ.మల్లేశ్, లాన్ టెన్నీస్ కెప్టెన్ పి .శ్రీరాములు నాగేశ్వర్ రావు, వివిధ క్రీడాల కెప్టెన్ లు తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ మహా;** హనుమకొండ చారిత్రిక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారని ఇందుకు మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో జాతీయ రహదారుల భూ సేకరణ చేయాలి: సిఎస్ ఆదేశం



**భూపాలపల్లి, మహా :** నాగపూర్ నుండి విజయవాడ వరకు నిర్మించనున్న కారిడార్ నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్న 12 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి భూ సేకరణ ప్రక్రియ పై సీఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణా రావు నాగపూర్-విజయవాడ కారిడార్, మహాదేవపూర్-కాళేశ్వరం జాతీయ రహదారి వెడల్పుకు అటవీశాఖ భూ కేటాయింపు పురోగతిని సమీక్షించారు. రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. జాతీయ రహదారులు ప్రజల రవాణా, ఆర్థికాభివృద్ధికి కీలకమని గుర్తు చేస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి డిఈ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ మురళీధర్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ మహా;** ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య చొరవ తో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులు మంజూరు అయ్యాయి. శనివారం హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో 17 మంది లబ్ధిదారులకు 6 లక్షల 87 వేల 500 రూపాయల విలువగల చెక్కులను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది నిరుపేదల ఆరోగ్యాలకు సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తుందన్నారు. ఎక్కడా కూడా పేదలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దనే సదుద్ధేశ్యంతో ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తుందని తెలిపారు. నిరుపేదలకు సాయం చేసేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎంపీ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీకి చర్యలు చేపట్టాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ మహా;** గ్రేటర్ వరంగల్ నగరంలో వివిధ ప్రాంతాల్లో మిగిలిన పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండ పరిధి బాలసముద్రం లోని పెట్ పార్క్ తో పాటు మార్కెట్ ప్రాంతం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ చెత్త సేకరణ వాహనాలకు టైం షెడ్యూల్ ను ఏర్పాటు చేసి సూచించిన సమయానికి వాహనాలు వచ్చి చెత్తను సేకరించే విధంగా స్ట్రీమ్ లైన్ చేయాలని వీధి వ్యాపారులు వ్యాపారాలు చేసుకొని వెళ్లి పోయే క్రమంలో పొగైన చెత్త వ్యర్థాలను అలాగే వదిలి వెళ్ళిపోకుండా గార్బేజ్ లో వేసే వెళ్ళే విధంగా చర్యలు చేపట్టాలని డ్రైన్ ల నుండి తొలగించిన వ్యర్థాలను 24 గంటల లోగా తొలగించాలని బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద మొత్తంలో పూలను వినియోగిస్తారని మిగిలి పోయిన పూల వ్యర్థాలను సేకరించడం కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి సేకరించి ఆ ఉత్పత్తులతో కంపోస్టు ఎరువు తయారు చేసేలా చర్యలు చేపట్టాలని బాలసముద్రం మార్కెట్ లో ఉత్పతి అయ్యే కూరగాయల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని మార్కెట్ పక్కన గల రోడ్డు సమస్య గురించి టౌన్ ప్లానింగ్ అధికారులు రిపోర్ట్ అందజేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల కట్టడికి పటిష్ట నిఘా

### అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలి : డిసిపి రాజేష్



**ఆమనగల్లు, మహా :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని శంషాబాద్ డిసిపి రాజేష్ సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. శనివారం కడ్తాల్ పోలీస్ స్టేషను సందర్శించి తనిఖీ చేశారు.అనంతరం రికార్డ్స్, క్రైమ్ రేట్ల వివరా లు,పోలీసు సిబ్బంది సంక్షేమాలను అడిగి తెలుసు కున్నారు.నేరాలను అదుపు చేసేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రధానంగా నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని,పటిష్ఠ నిఘా ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏ సమస్య ఉన్నా పోలీస్ స్టేషన్లకు ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని, సత్వర న్యాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించా రు. గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సైబర్ నేరాల కట్టడానికి కృషిచేయాలన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తగు సూచనలు, ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిసిపి సూచించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, బెట్టింగ్,ఆన్‌లైన్ గేమ్స్,తదితర వాటిపై నిఘా పెంచాలని ప్రజలకు శాంతి భద్రత కల్పిం చడంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు...ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి పూర్ణచందర్,ఎసిపి లక్ష్మి నారాయణ, ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎస్ఐలు వర ప్రసాద్, చంద్రశేఖర్ లు ఉన్నారు.




## పండుగ పేరుతో ఆర్టీసీ టికెట్ల ధరకు రెక్కలు

**ఆమనగల్లు, మహా :** దసరా పండుగ పేరుతో ఆర్టీసీ టికెట్ల ధరకు రెక్కలు వచ్చాయి. చార్జీలను భారీగా పెంచి సామాన్యుని నడ్డివిరిచింది. గతంలో కల్వకుర్తి నుండి అమనగల్లు కు 50 రూపాయలు ఉన్న బస్సు చార్జీలను పండుగ పేరుతో 70 రూపాయలు వసూలు చేశారని ప్రయాణికులు తెలిపారు. పండుగకు సొంత ఊర్లకు బస్సులో ప్రయాణం చేసే వారికి రాయితీ ఇస్తామన్న ఆర్టీసీ ధరలు పెంచడమే రాయితీ ఆ అని వారు ప్రశ్నిస్తున్నారు.

## ఎవరి ప్రయోజనం కోసం అలైన్‌మెంట్ మార్చారు

### ఉప్పల వెంకటేష్



**ఆమనగల్లు, మహా:** ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చడం వల్ల సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో జంగారెడ్డి పల్లి గ్రామంలో ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ లో సన్న, చిన్న కారు రైతులు పొలాలు కోల్పోతున్నారని తెలుసుకొని,ఆ రైతుల పొలాల దగ్గరికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతు ప్రభుత్వం ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను మార్చి రైతుల నోట్లోమట్టి కొట్టిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ బడా నాయకుల భూములను కాపాడి నిరుపేదల భూములను లాక్కునేలా హెచ్ఎండిఏ అలైన్మెంట్ విడుదల చేయడం పట్ల ఆయన ఆక్షేపణ వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న పాత రోడ్డు అలైన్మెంట్ ప్రకారమే ట్రిబుల్ ఆర్ రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొలం కోల్పోతున్న రైతులకునష్టపరిహారం కింద మార్కెట్ రేట్ కంటే పది రెట్లు ఎక్కువ కట్టించాలన్నారు.రెవెన్యూ చట్టప్రకారం ప్రజాప్రయోజనం కోసం ఎవరైతే రైతుల పొలాలు కోల్పోతున్నారు వారికి పొలానికి పొలం లెక్కన రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం, కొంగరకలాన్, లో ఉన్న ప్రభుత్వ భూమి ఇవ్వాలని,రైతుల పొట్ట గొట్టి ఈ రోడ్డు ఎవరి ప్రయోజనం కోసం వేస్తున్నారో...ఏం బాగు చేయడానికి కోసం వేస్తున్నారో... ఈ రోడ్డు వలన ఏం అభివృద్ధి చెందుతుందో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి ఆలోచన చేసి రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి పోరాడతమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు



## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్ మహా :** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని టిఎన్జిఎస్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పైప్ లైన్ ను 48 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను, మరియు మధుబన్ కాలనీ మధుర నగర్ లో సిసి రోడ్ పనులను రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్బి అధికారులతో కలిసి పనులను శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలకు ముగింపు పలకడంతో, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా సకలంలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, నరసింహ రెడ్డి, చందు నాయక్, రమేష్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజేష్, అనిల్ రెడ్డి, భవాని, ఎఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




## రేపటి నుంచి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రేపటి నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ రూపాలల్లో భక్తులకు దర్శనమిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చన, వ్రతం,బతుకమ్మ, సెమీ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు రామ్మోహన్ నాయకులు తెలిపారు.

## 12 కిలోల హైడ్రోపోనిక్ కలుపు మొక్కల పౌడర్ స్వాధీనం

### మత్తు పదార్థం విలువ సుమారు 12 కోట్లు... డిఆర్ఐ అధికారులు



**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు 12 కోట్లు విలువ చేసే 12 కిలోల హైడ్రోపోనిక్ కలుపు మొక్కల పౌడర్ని స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారతీయ ప్రయాణికుని డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు అతని కదలికలపై అనుమానం రావడంతో లగేజ్ లో క్షుణ్ణంగా తనిఖీలు చేయగా అతడి బ్యాగులో 6 కిలోల ఆకుపచ్చ రంగులో పౌడర్ పదార్థాన్ని కలిగి ఉన్న ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పౌడర్ ని డిఆర్ఐ అధికారులు పరీక్షలు నిర్వహించగా గంజాయి కి సంబంధించిన పౌడర్ గా నిర్ధారించారు.ఆలస్యంగా వచ్చిన మరో బ్యాగ్ ని తనిఖీ చేయగా ఆరు కిలోల హైడ్రోపోనిక్ మిశ్రమాన్ని డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మిశ్రమ విలువ సుమారు 12 కోట్ల 12 కిలోల హైడ్రోపోనిక్ మిశ్రమాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్ డి పి ఎస్ చట్టం కింద 1985 నిబంధనల ప్రకారం అరెస్టు చేసి జ్యుడీషియల్ కి తరలించారు.



## చరికొండలో ఊర్నిండా కన్నె

### డిసిపి రాజేష్

**ఆమనగల్లు, మహా:** ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితుల ను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్ని శంషాబాద్ డిసిపి బి రాజేష్ అన్నారు. శనివారం కడ్తాల్ మండల కేంద్రలోని గ్రామ పెద్దల, యువత సహకారంతో ఊర్నిండా కన్నె సిసి కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంషాబాద్ డిసిపి బి రాజేష్, అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, ఏసీబీ లక్ష్మీనారాయణ హాజరై కడ్తాల్ సిఐ గంగాధర్, ఎస్ఐ లు వరప్రసాద్ లతో కలిసి డిసిపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ మారుతున్న కాలానికిఅనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమోరాలు అందుబాటులోని వస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నేరాలను నియంత్రించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక ఎస్ఐలు ప్రత్యేక చొరువ చూపాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన సిఐ గంగాధర్, ఎస్ఐ వరప్రసాద్, గ్రామ కానిస్టేబుల్ శివాదత్,గ్రామ యువతను అభినందించారు.అనంతరం గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.



## ప్రవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**ఆమనగల్లు, మహా :** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దసరా సెలవులను దృష్టిలో పెట్టుకొని పాఠశాల చివరి పనిదినం రోజు అమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. చేతిలో బతుకమ్మలతో వయోభేదం లేకుండా బతుకమ్మ ఆటలకు పాఠశాల విద్యార్థులు, మహిళలు వేడుకల్లో పాల్గొని బతుకమ్మ పాటలతో ప్రతిధ్వనిస్తూ ఆ ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు. విద్యార్థినిలు బతుకమ్మలతో వచ్చి వేడుకల్లో పాల్గొని ఆటాపాటలతో ధూంధాంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

## రాజకీయ ఉనికి కోసం ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న విపక్షాలు

### టీపీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్ గౌడ్



**ఆమనగల్లు, మహా:** రాష్ట్రంలో ప్రగతిని జీర్ణించుకోలేక విపక్షాలు కుట్ర రాజకీయాలు సాగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని టిపిసిసి సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్ అన్నారు. ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్, బిజెపి నాయకులు విష ప్రచారాలు సాగిస్తున్నాయని వారు మండిపడ్డారు. కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు బతుకమ్మ పండుగ , విశిష్టతను కూడా దెబ్బతినేలా బిఆర్ఎస్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పండుగ వేళ గ్రామాల్లో ఐక్యత ను దెబ్బతీ సేలా వ్యవహరిస్తున్నరన్నారు. రాష్ట్రంలో ప్రతిదీ రాజకీయం చేస్తూ స్వార్ధ శక్తులు ప్రగతి నిరోధకంగా మారాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారం, ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తుందని చెప్పారు కల్వకుర్తి లో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తుంటే. కొందరు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి పై అసత్య ప్రచారాలు సాగిస్తున్నారని మండిపడ్డారు. రీజనల్ రింగ్ రోడ్డు విషయంలో కొందరు నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని వారు సూచించారు. ట్రిపులర్ విషయంలో ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని అన్నారు. రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. వాస్తవాలు గ్రహించకుండా తమ రాజకీయ ఉనికి కోసం కొందరు నాయకులు ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నారాయణరెడ్డిని విమర్శించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ జగన్ గౌడ్ జాంగిర్ అలీ, శేఖర్, రాంచందర్ నాయక్, హీరా సింగ్ నాయక్, మంకీ శీను, తులసి రామ్ నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు

## గ్రామ ప్రజల భాగస్వామ్యం – అభివృద్ధికి నూతన సోపానం: లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**ఆమనగల్లు, మహా:** గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధికి నాంది పలుకుతున్నట్టుగాఉంటుందని,పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అని మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ గ్రామంలో స్వచ్ఛంద ,సామాజిక కార్యక్రమాలలో పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు.మురుగు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించడమే కాకుండా, కాలుష్యం నివారించడం కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వాహన ఒక నిరంతర ప్రక్రియ అని గ్రామంలో ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్త వేయరాదని గ్రామపంచాయతీ సూచించిన మేరకు తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందించాలని కోరారు. అదేవిధంగా స్వచ్ఛత ఒక బాధ్యత మాత్రమే కాదు, మన సంస్కృతిని మరియు పర్యావరణాన్ని కాపాడడంలో కీలక పాత్ర వహిస్తుందని, శ్రమదానం కార్యక్రమంలో యువకులు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో స్వచ్ఛత కదలిక, పరిసరాల పరిశుభ్రత తోటే సాధ్యమని అన్నారు. బతుకమ్మ మరియు దసరా పండుగల నేపథ్యంలో గ్రామంలో వీధిలైట్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బందిని కోరారు. ఉత్తమమైన పరిపాలన అందించడానికి గ్రామస్తులు గ్రామపంచాయతీ అధికారులకు సిబ్బందికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అల్లాజి,మాజీ వార్డు సభ్యులు కేశని మహేష్,బ్రహ్మచారి,వరికుప్పల సత్యనారాయణ, యువజన నాయకుడు కంబాల అంజి,శ్రీను,ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

## ముగ్గురు యువకులు అరెస్ట్

18 లక్షల బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం




**రాజేంద్రనగర్, మహా ;** దొంగతనానికి పాల్పడిన దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన శంషాబాద్ ఆర్ జి ఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలను ఆర్జిఐ పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ గౌడ్ మీడియా సమావేశంలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం బాలన్ పల్లి గ్రామానికి చెందిన గుల్ల శివప్రసాద్ (21 ), దంగట్ల లోకేష్ (19), మండలి మనోహర్ (19) స్వగ్రామం నుంచి వలస వచ్చి నగరంలోని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ (కేబిహెచ్ పి ) లోని మెన్స్ హాస్టల్ లో నివాసం ఉంటూ ప్రయివేటు ఉద్యోగాలు చేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడి ఈ ముగ్గురు ఒక ముఠాగా ఏర్పడి పలు దొంగతనాలు చేశారు. శంషాబాద్ లోని రాల్లగూడ గ్రామం రాఘవేంద్ర కాలనీ లో నీలం సింగ్ వీరేంద్ర ప్రతాప్ సింగ్ భార్యాభర్తలు తమ కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. అయితే ఈ నెల 9వ తేదీన తన ఇంట్లో చోరీ జరిగిందని ఆమె శంషాబాద్ ఆర్జిఏ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సి సి పుటేజ్ తో పాటు విశ్వసనీయ సమాచారాన్ని సేకరించారు. వాటి ఆధారంగా పైన పేర్కొన్న ముగ్గురు నిందితులు శివప్రసాద్, లోకేష్ , మనోహర్ లను చాకచక్యంగా అరెస్టు చేసి తనదైన రీతిలో దర్యాప్తు చేశారు. దొంగతనం చేసిన విషయం ఒప్పుకున్నారు. చోరీ చేసిన 17 తులాల బంగారం, 50 తులాల వెండి , ఒక గ్లామర్ బైక్, ఒక పల్సర్ బైక్ , ఆర్ ఎక్స్ 100 బైక్ నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నారు. ఆ ముగ్గురు నిందితులు ఆర్జిఐ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ , ఎయిర్పోర్టులో, తాడూరు పోలీస్ స్టేషన్, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడినట్లు కేసులు నమోదయ్యాయి. కేవలం పది రోజుల్లో కేసును చేదించిన పోలీసులను అభినందించి వారికి రివార్డులనజ అందజేశారు. రివార్డ్ అనుకున్న వారిలో ఆర్జిఐఎ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. బాలరాజు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ గ్యార, పోలీస్ సిబ్బంది బి. శ్రీకాంత్, ఎండి. జావిద్ ఎం. సిద్దేశ్వర్, పి వెంకట్ రెడ్డి, జె. కవిత ఉన్నారు.

**ప్రతి ఇంటి ముందు సీసీ కెమెరాలు అమర్చుకోవాలి**

నేరాల నియంత్రణ కోసం ముందు జాగ్రత్త చర్యగా ప్రతి ఇంటి యజమాని , వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు అడ్డుకోవడంతోపాటు నేరం జరిగిన తర్వాత నిందితులను వెంటనే పట్టుకునే అవకాశం ఉంటుందని తద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందని ఎసిపి తెలిపారు .

# జాతీయ శుభ్రత దినోత్సవం... సరస్సుల శుభ్రత కార్యక్రమం

## ప్రపంచంలో మీరు కోరుకునే మార్పు మీ నుండి రావాలి

పర్యావరణాన్ని కాపాడటం మన అందరి బాధ్యత

రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా సరస్సుల శుభ్రత

బయోలోప్ ఫౌండర్ నితిన్ జూలూరు.. ధ్రువంశ్ ఎన్జీవో ప్రతినిధి మధులిక



**రంగారెడ్డి జిల్లా మహా:** జాతీయ శుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని ధ్రువంశ్ ఎన్జీవో ఆధ్వర్యంలో, బయోలోప్ రిసోర్సెస్ సహకారంతో కోకాపేట్ చెరువు, కూకట్‌పల్లి అలిటాలబ్ సరస్సుల్లో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. నీటి వనరుల పునరుద్ధరణతో పాటు పర్యావరణ పరిరక్షణలో సుస్థిర ఆచరణల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో కోకాపేట్ వద్ద 100 మందికి పైగా, అలిటాలబ్ వద్ద 50 మంది వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు, కార్పొరేట్ ఉద్యోగులు, స్థానికులు కలిసి తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, విగ్రహాల అవశేషాలను తొలగించి సరస్సులను పరిశుభ్రం చేశారు. బయోలోప్ రిసోర్సెస్ సంస్థ కార్న్ స్టార్చ్‌తో తయారు చేసిన పర్యావరణహిత చెత్త సంచులు, బయోమెడికల్ బ్యాగ్స్‌ను ఈ కార్యక్రమంలో ఉపయోగించారు. ఇవి 180 రోజుల్లో పూర్తిగా కరిగిపోతాయి. దశాబ్దాలపాటు కరగని ప్లాస్టిక్ సంచులకు ఇవి సుస్థిర ప్రత్యామ్నాయం అని సంస్థ ప్రతినిధులు వివరించారు.

**ప్రపంచంలో మీరు కోరుకునే మార్పు ...**

ఈ సందర్భంగా బయోలోప్ ప్రతినిధులు మాట్లాడుతూ... "ప్రపంచంలో మీరు కోరుకునే మార్పు మీ నుండే మొదలవ్వాలి" అని మహాత్మా గాంధీ చెప్పినట్టు, పర్యావరణ పరిరక్షణ ఇంటి నుంచే మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ పర్యావరణహిత అలవాట్లు అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు.

**పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యత...**

రెడ్ క్రాస్ యూత్ వాలంటీర్ ఈవి సాత్విక మాట్లాడుతూ, "పర్యావరణాన్ని కాపాడటం మన అందరి బాధ్యత. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మానినప్పుడే నిజమైన పర్యావరణ పరిరక్షణ సాధ్యం అవుతుంది. ఇది ప్రభుత్వం లేదా సంస్థలపై వదిలేయకుండా వ్యక్తులుగా మనం ముందడుగు వేయాలి" అని పిలుపునిచ్చారు.

**రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా సరస్సుల శుభ్రత**

ధ్రువంశ్ ఎన్జీవో ప్రతినిధులు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా మరిన్ని సరస్సుల శుభ్రత, పునరుద్ధరణ కార్యక్రమాలు చేపడతామని, పర్యావరణ పరిరక్షణ కోసం తమ కృషిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయోలోప్ ఫౌండర్ నితిన్ జూలూరు, ధ్రువంశ్ ఎన్జీవో ప్రతినిధి మధులిక, ఇండస్ స్కూల్ విద్యార్థులు, సేల్స్‌ఫోర్స్ ఐటీ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

## సర్కిల్ ఇన్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సిఐ మహేందర్ రెడ్డి సూచించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గురునానక్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో నిర్వహించిన కార్యక్రమంలో, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అట్టి నేరాల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పాటించవలసిన పద్ధతుల గురించి, ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ప్రజలతో విద్యార్థులతో మమేకమై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థుల్లో మరింత అవగాహన కల్పించడానికి ఇబ్రహీంపట్నం పోలీస్ వారి సౌజన్యంతో, నాగురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో సదస్సు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికాస్ ప్రైవేట్ లిమిటెడ్ కు సంబంధించిన, ప్రమీల్ అర్జున్ తో, విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం పోలీస్ ఇన్ స్పెక్టర్, ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... సైబర్ నేరానికి గురైన వెంటనే Dial Toll free నెంబర్ 1930 యొక్క ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత గురించి, అలాగే ఇన్స్టాగ్రామ్ కానీ, పేస్ బుక్ లో కొత్త వ్యక్తులు పరిచయం అయినపుడు జాగ్రత్తగా ఉండాలని, కేవైసీ గురించి అలాగే బ్యాంకుకు సంబంధించిన ఆధారాలను, ఇతరత్రా వివరాలను తెలియని వ్యక్తులు ఎవరైనా అడిగిన చెప్పకూడదని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గురు నానక్ ఇంజనీరింగ్ విద్యాసంస్థల హెచ్ఓడిలు, ఫ్యాకల్టీ, ఉద్యోగులు, విద్యార్థులు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



మడతపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో

# పోషణ మాసం కార్యక్రమం

**భూపాలపల్లి, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని మడతపల్లి జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో శనివారం రోజున పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శృజాత ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జి. మల్లేశ్వరి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతి అంగన్వాడీ టీచర్ తన పరిధిలో ఉన్న బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటివి తీసుకోవడం ద్వారా లభించే ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్ మన శరీర రక్షణకు ముఖ్యమైనవని అన్నారు. వీటి గురించి సమాజంలో అవగాహన పెంచి, 'పోషణలోపం లేని సమాజం' నిర్మించడానికి అందరం కృషి చేయాలని తెలియచేశారు. కోడవటంచ సెక్టార్ ఆధ్వర్యంలో సమగ్రంగా కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్లందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ లక్ష్మి, ఎంపీపీఎస్ హెడ్మాస్టర్ భద్రయ్య, ఉపాధ్యాయులు, చైల్డ్ కోఆర్డినేటర్ జి. తిరుపతి, డిసిపియు నుండి సోషల్ కుమార్, ఆశా వర్కర్ శ్రీలత, పెద్ద సంఖ్యలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రీడాకారులను అభినందించిన ఉపాధ్యాయులు

**కాటారం, మహా :** మహాదేవపూర్ మండలంలో జరిగిన ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో మండల స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలురపాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. మండల స్థాయిలో జరిగిన క్రీడలలో అండర్ 17, అండర్ 14 విభాగాల లో వాలీబాల్ లో ప్రథమ స్థానం, అండర్ 17 కోకోలో జాయింట్ విన్నర్స్ గా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికకావడం హర్షనీయమని ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు సిరంగి రమేష్ అన్నారు. జిల్లా స్థాయిలో సైతం ఎంపికై రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య దేవేందర్ రెడ్డి, అనిల్ ,లచ్చయ్య ,సమ్మయ్య, కవిత, అనిత తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన తానా రాష్ట్ర అధ్యక్షుడు

ఆరోగ్య శ్రీ బకాయిలు త్వరలోనే చెల్లిస్తామని హామీ

**వరంగల్ మహా;** హైదరాబాద్‌లోని ఏహెచ్ సీటి లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహను శనివారం రాష్ట్ర అధ్యక్షుడు వద్దిరాజు రాకేష్ , సీఈఓ పి. ఉదయ్ కుమార్ తో కలిసి తానా తరుపున రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆరోగ్య శ్రీ ద్వారా రావలసిన బకాయిలు అలాగే పలు సమస్యల పై సుదీర్ఘంగా మంత్రి తో చర్చించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించిన బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని, డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆయన వ్యక్తిగతంగా హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన చర్చలు సానుకూల పురోగతిని సాధించిన దృష్ట్యా హెచ్ ఎం మాటను గౌరవిస్తూ ఇచ్చిన అన్ని హామీలను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం అర్ధరాత్రి నుంచి తిరిగి ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించడం తో వారు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హెచ్ ఎం, సీఈవో చేసిన కృషి కి తానా సభ్యులందరూ అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అంతేకాకుండా లబ్ధిదారులకు మెరుగైన సేవలతో రాజీవ్ ఆరోగ్య శ్రీ 2.0 వేగంతో సేవలు అందిస్తామని తెలంగాణ రాష్ట్ర తానా అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేష్ తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక బతుకమ్మ పండుగ

ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి



**భూపాలపల్లి, మహా :** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి అన్నారు శనివారం కృష్ణ కాలనీ లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి ముఖ్య అతిథిగా హాజరై, బతుకమ్మ పండుగ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు బతుకమ్మ వేడుకల్లో ఆడటం,పాడటం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తయారు చేసి, సాంప్రదాయ నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు. పర్సనల్ మేనేజర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది అని . ఈ పండుగలో మహిళలు మరియు బాలికలు పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి, గౌరమ్మను పూజిస్తారాని . బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుంది అన్నారు . మీరు ఈ పండుగను ఉత్సాహంగా జరుపుకోవడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది అన్నారు . ఈ బతుకమ్మలను అలంకరించడం, ఆడటం, పాడటం ద్వారా మీరు మన సంస్కృతిని గౌరవిస్తున్నారన్నారు . ఇలాంటి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు కూడా అందించాలని మీ అందరినీ కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ పండుగ తెలంగాణలోని సామాజిక సామరస్యాన్ని, సంస్కృతిని ప్రతిభీం బిస్తుంధాన్నారు .ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు సి.హెచ్ జాన్సీరాణి, ఉపాధ్యాయణి,ఉపాధ్యాయులు, , విద్యార్థిని,విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి వ్యాపారస్తులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



**రాజేంద్రనగర్, మహా ;** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్ చౌరస్తాలో ఫుట్ పాత్రలను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్నారని నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు వీధి వ్యాపారస్తులను హెచ్చరించడంతో అరాంఘర్ చౌరస్తాలోని వీధి వ్యాపారులు రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అరాంఘర్ చౌరస్తాలోశనివారం సందర్శించారు. వ్యాపారులు చాలాకాలంగా అక్కడ వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ఇటీవల కాలంలో ట్రాఫిక్ పోలీసులు, అధికారులు వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు ఎమ్మెల్యే ను కలిసి తెలిపారు. చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. అయితే వ్యాపారులు కూడా ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలన్నారు. ఫుట్ పాత్రలను ఆక్రమించకుండా ట్రాఫిక్ కి ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని వీధి వ్యాపారస్తులకు సూచించారు. పోలీసులు అధికారులు చేసే సూచనలు పాటించాలన్నారు.

# కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**వరంగల్ మహా;** పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు పెళ్లి భారం తగ్గించి ఆర్థిక చేయూత అందించాలనే ఉదేశ్యంతో అమలు చేస్తున్న పథకం కల్యాణ లక్ష్మి పథకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట మండలం, టౌన్ పరిధిలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట టౌన్ వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల పరిధిలోని 155మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 1కోటి 55 లక్షల 17వేల 980 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 67 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు 21లక్షల 62వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**వరంగల్ మహా;** భారత ప్రధాని నరేంద్రమోదీ 75వ జన్మదిన వేడుకల్లో భాగంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్ష2025లో భాగంగా శనివారం భారతీయ జనతా పార్టీ గిర్మాజీపేట మండల ఉపాధ్యక్షులు జెటిలింగ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో వరంగల్ లోని మట్టెవాడ హై స్కూల్ పరిసర ప్రాంతాలలో స్వేచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా,బిజెపి జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్ పర్యవేక్షణలో స్కూల్ పరిసర ప్రాంతాల్లోని పిచ్చి చెట్లను, చెత్త ను తీసి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ గిర్మాజీపేట మండలం ప్రతినిధులు ముత్తినేని లక్ష్మణ్ రావు, చింతం మహేందర్, సందీప్, రఘుపతి,ఆడెపు ప్రసాద్, వరుణ్, చంద్రశేఖర్, సృజన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 300 మంది పోలీసులు 12 సర్చ్ టీంలుగా కాటన్ సెర్చ్



**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్ లో డిసిపి చింతమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో 300 మంది పోలీసులతో కలిసి 12 సర్చ్ టీం లను ఏర్పాటు చేసి శనివారం (కాటన్ సర్చ్) నాకాబంది నిర్వహించారు. నాకా బంది (కాటన్ సెర్చ్) లో భాగంగా అనుమతులు లేని రెండు బెల్ట్ షాపులు, రెండు గుట్కా షాపులు ఇల్లీగల్ సిలండర్స్, 55 బైకులు 6 ఆటోలోని సీజ్ చేశారు. పత్రాలు లేని వాహనాలు నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు. 475 మంది ఆధార్ కార్డులతో నివాసముంటున్న వారిని తనిఖీ చేయగా 25 ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారు. వారి పూర్తి సమాచారం సేకరించి, వారు ఇక్కడికి ఎందుకు వచ్చారు ఏం పని చేస్తున్నారు అని పూర్తి ఆరా తీస్తున్నామని రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ తెలిపారు. అక్రమ కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

### కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

**కాటారం, మహా :** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు దర్శించుకున్నారు. అభిషేకం నిర్వహించారు. శేష వస్త్రాలతో ఎమ్మెల్యే దంపతులకు సన్మానం చేసి ఆశీర్వదించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు వేదమంత్రోచ్చరణల నడుమ స్వాగతం పలికారు.ఆలయ ప్రధానార్చకులు ఫణీంద్ర శర్మ వారి అర్చక బృందం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం వేద ఆశీర్వచనం వేదికపై ఫణీంద్ర శర్మ అయ్యవారు శేష వస్త్రాలతో ఎమ్మెల్యే దంపతులకు సన్మానం చేసి ఆశీర్వదించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## క్షయ వ్యాధి నివారణకు

# ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో టి.బి. వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టి. బి. వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ప్రధానమంత్రి టి. బి. ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. టి. బి. వ్యాధిగ్రస్తుల సంక్షేమంలో భాగంగా బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారు 350 పోషకాహార కిట్లను అందించడం అభినందనీయమని స్పష్టం చేశారు. ఈ కిట్ల ద్వారా మందులతో పాటు పోషక ఆహారం, వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల, వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుందని, వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వినియోగించాలని వివరించారు. వ్యాధిగ్రస్తులు 3 నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. జిల్లాలో 797 పాజిటివ్ కేసులు ఉన్నాయని, వ్యాధిగ్రస్తుల వివరాలను నిక్షయ మిత్ర పోర్టల్ లో నమోదు చేయాలని, తద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 10 మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. మిగతా కిట్లను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వ్యాధిగ్రస్తులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వెంకట శ్రీధర్, సంస్థ ప్రతినిధులు, టి. బి. సమన్వయకర్త సురేందర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిసిఎస్ డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన



- డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలను నివారించాలి
- ఆదిభట్ల సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవికుమార్
- ట్రాఫిక్ నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ

**రంగారెడ్డి జిల్లా మహా:** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని టిసిఎస్ డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనలపై, పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లో విధులు నిర్వహిస్తున్న బస్సు, క్యాబ్ డ్రైవర్లకు, ఆదిభట్ల పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్క డ్రైవర్ కు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. రోడ్డు భద్రతలను పాటిస్తూ, ప్రమాదాలను నివారించాలని ఆయన డ్రైవర్లకు సూచించారు. అనంతరం డ్రైవర్లతో, ట్రాఫిక్ నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది, టిసిఎస్ అధికారులు, డ్రైవర్లు పాల్గొన్నారు.




అన్యమతస్తులను దాండియాలోకి

# అనుమతించవద్దు

బిజెపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు

**రాజేంద్రనగర్ మహా ;** దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించే దాండియా కార్యక్రమంలో నిర్వాహకులు తప్పనిసరిగా హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలి. పాటించని నిర్వాహక సంస్థలపై అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ సిఐ బాలరాజు కు శంషాబాద్ బీజేవైఎం మున్సిపల్ శాఖ అధ్యక్షులు వంశీ యాదవ్ ఆధ్వర్యంలో బిజేవైఎం మాజీ రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ళ మహేందర్ తో కలిసి బిజెపి నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అమరేందర్ , గోవర్ధన్, రాహుల్, విరేందర్, నరేష్,, వినేయ్, అనిల్, అఖిల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు యాత్రను విజయవంతం చేయండి

ఫోరం ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్

**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేడు జరిగే ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని మహాదేవపూర్ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు నెరవేర్చలేదని రాష్ట్ర ప్రభుత్వానికి తమకు ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ బస్సుయాత్ర చేపట్టాడని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు 25 వేల పెన్షన్, 250 గజాల స్థలం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత రైల్వే బస్ పాస్ లను అందిస్తామని తెలిపిందని వాటిపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల బస్సు యాత్ర చేపడుతున్నట్లు ఆ బస్సు యాత్రకు మండలంలోని ఉద్యమకారులు అందరు వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం

## బెల్గాంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను కలిసిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి జైనథ్ మండలంలో పర్యటించారు.మండలం లోని బెల్గం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు , గ్రామస్తులతో కలిసి సమస్యలపై చర్చించారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు గురించి చర్చించారు. ఇంటింటికి సంక్షేమ పథకాల గురించి వివరించాలని కంది శ్రీనివాస రెడ్డి శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్గం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంది శ్రీనివాస రెడ్డికి ఆర్యవైశ్యుల సత్కారం

**ఆదిలాబాద్ మహా :** ఆర్యవైశ్యుల సమసమ్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం బేల మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో ఆర్యవైశ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం కంది శ్రీనివాస రెడ్డిని ఆర్యవైశ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహా సంఘం అధ్యక్ష్యులు కిరణ్ ముక్క వార్, కమిటీ మెంబెర్స్ అనిల్ గుండా వార్, నందు గుండా వార్, శైలేష్ వరగంటి వార్, అనిల్ అమిడి వార్, అశోక్ గుండా వార్, జైష్ అమిడి వార్ , సంతోష్ గుండావార్ తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కంది శ్రీనివాస రెడ్డి





**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి బేల మండల కేంద్రంలో పర్యటించారు. మండల కేంద్రంలోని పలు ప్రవేట్ స్కూళ్లలో జరిగిన బతుకమ్మ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు సిబ్బంది ఆయనకు ఘన స్వాతతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని రాణించాలని కంది శ్రీనివాస రెడ్డి హితవు పలికారు.అందరికి బతుకమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ సంబరాలలో పిల్లలు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కంది శ్రీనివాస రెడ్డి తో పాటు బేల మండల కాంగ్రెస్ శ్రేణులు బతుకమ్మ పాటలకు స్టెప్పులు వేసి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి , వైస్ చైర్మన్ విలాస్ పాటిల్,గిమ్మ సంతోష్ ,కోలా నర్సింలు, మునిగెల విఠల్, అడ్డి రుకేష్ రెడ్డి బెల్లూరి రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, మాజీ మార్కెట్ చైర్మన్ వామన్ వాంఖడే, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సామ రూపేష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుండవార్,తాక్రె అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఘన్శ్యామ్, నానాజీ పటేల్, సుదాం రెడ్డి, సుదర్శన్, రాజా రెడ్డి, కళ్లెం మల్లా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం

## బెల్లంపల్లి డివిజన్ క్షయవ్యాధి సూపర్వైజర్ శ్రీపెల్లి శశికాంత్





బెల్లంపల్లి, మహా:సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం అని బెల్లంపల్లి డివిజన్ క్షయ వ్యాధి సూపర్వైజర్ శ్రీపెల్లి శశికాంత్ వెల్లడించారు .శనివారం రోజు భీమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గల కర్జీ భీంపూర్ లోని ఆరోగ్య ఆయుష్మాన్ శిబిరం దగ్గర అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. క్షయవ్యాధి సూపర్వైజర్ శశికాంత్ అక్కడ హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు.క్షయ వ్యాధి నివారణకై అవగాహన కల్పిస్తూ రెండువారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు.జిల్లాలోని ప్రతిఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని,క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల రూ 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుం చి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు.ఎక్స్ రే అవసరం ఉన్న వారిని 56 మందిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుందన్నారు.ఈ శిబిరంలో బిపి,షుగర్,హెపటైటిస్ నిర్వహించారు.శిబిరంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రామీడి జలపతి, హెల్త్ అసిస్టెంట్ ఉమాశంకర్,ఎమ్మెల్ హెచ్ పి లు ఉమామహేందర్,ప్రవళిక,పంచాయతీ కార్యదర్శి సంతోష్,ఏఎన్ఎం లుమీనా,హేమలత సంతోషమ్మ,ల్యాబ్ టెక్నిసియన్ మల్లక్క,ఆశ కార్యకర్తలు రాజేశ్వరి,నిర్మల, రజిత వసంత, అంగన్వాడీటీచర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కొత్త పెన్షన్ల
# హామీ నెరవేర్చాలి

**మందమర్రి, మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టిన ప్రకారం కొత్త పెన్షన్ల పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ లు మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మందమరి మండల ఇన్చార్జి జీడి సారంగం మాదిగ, పట్టణ అధ్యక్షులు రామ్ శీను మాదిగ లు మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు నెలవారీ పెన్షన్ను 4 వేల రూపాయల నుండి 6 వేల కు, వృద్ధులు, వితంతువులు, నేత, చేనేత కార్మికులకు 2 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం వెంటనే పెన్షన్ల పెంపు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక కమిషనర్ తుంగపిండి రాజలింగుకు వినతి పత్రం అందజేశారు. అసంపల్లి శివకుమార్ మాదిగ, చిలుముల రాజ్ కుమార్ మాదిగ, రాచర్ల సరేష్ మాదిగ, అసంపల్లి అనిల్ కుమార్ మాదిగ, తైదల జంపన్న మాదిగ,అఖిల్ మాదిగ, సీనియర్ నాయకులు అయిందాల సది, రత్నం మొగిలి, వేల్పుల రాజారాం, కాంపెల్లి కుమార్, రేణిగుంట్ల పోచం, పాలనంది జనార్దన్ పాల్గొన్నారు.

# రాం నగర్‌లో పర్యటించిన మేయర్ ఎమ్మెల్యే, కమిషనర్



**హన్మకొండ మహా;** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ పరిధిలోని 52 వ డివిజన్ రాం నగర్ (పోలీస్ పరేడ్ గ్రౌండ్ వెనకాల)లో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి, నగర మేయర్ గుండు సుధారాణి , నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పర్యటించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ పక్క నుంచి చాలా కాలనీలకు అనుసంధానంగా ఉండే రోడ్డు కొరకు నిర్మాణం, సైడ్ డ్రైనేజీ, వేడెల్పు తదితర అభివృద్ధి పనులను పై క్షేత్ర స్థాయిలో కాలనీలో పర్యటిస్తూ పరిశీలించారు. అనంతరం 1000 స్తంభాల దేవాలయ ఆవరణలో జరుగుతున్న ఎంగిలి పూల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఆడటానికి వస్తారని ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్ స్వప్నా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మేయర్, జిల్లా కలెక్టర్

**వరంగల్ మహా;** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేడు (ఆదివారం) మహాలయ అమావాస్య (పెత్ర అమావాస్య) ను పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై, సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ తొమ్మిది రోజుల పండుగతో తెలంగాణ పల్లెలు కొత్త కాంతులతో విరాజిల్లుతాయని రంగుల రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, బతుకమ్మ పాటలు తెలంగాణ సంస్కృతిని, ఇక్కడి సామాజిక, చారిత్రక నేపథ్యాన్ని ప్రపంచానికి చాటుతాయని బతుకమ్మలను పేర్చడం, ఆ బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేయడం, ఈ తొమ్మిది రోజులు సమర్పించే నైవేద్యాలు ఇలా ప్రతీ అంశంలోనూ ఒక శాస్త్రీయ కోణం వుందని వారు స్పష్టం చేశారు.

## శ్రీ భద్రకాళీ దేవస్థానంలో
# శరన్నవరాత్ర మహోత్సవాలు

## ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి తరలిరానున్న భక్తులు

### భారీ బందోబస్తు, ప్రత్యేక క్యూలైన్ల ఏర్పాటు

### వివరాలు వెల్లడించిన ఈఓ రాముల సునీత, భద్రకాళి శేషు




**వరంగల్ మహా :** ఓరుగల్లు నగరంలోని సుప్రసిద్ధ భద్రకాళి దేవాలయంలో ఈ నెల 22 నుంచి పది రోజుల పాటు శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలను కన్నుల పండువగా అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, కార్యనిర్వహణాధికారి రామల సునీత వెల్లడించారు. భద్రకాళి ఆలయ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పది రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమ వివరాలను వెల్లడించారు. పది రోజుల అమ్మవారిని ఉదయం ఒక రూపంలో, డబ్బు సాయంత్రం మరొక రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు. 22వతేదీ సోమవారం శైలపుత్రీక్రమము, బాలత్రిపుర సుందరిగా, 23న అన్నపూర్ణాదేవిగా, 24న గాయత్రి అలంకారం, 25న శ్రీ మహాలక్ష్మీ అలంకారం, 26న శ్రీ రాజరాజేశ్వరీ లలితా మహా త్రిపుర సుందరిగా, 27న భువనేశ్వరీ అలంకారం, 28న భవానీ అలంకారం, 29న సరస్వతీ అలంకారం, 30న చద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రీ భద్రకాళీ మహాదుర్గాలంకారం, అదే విధంగా అక్టోబర్ 1వ తేదీ బుధవారం మహిషమర్ధినీ అలంకారంలో భక్తులకు దర్శనమీయనున్నారు. 2వ తేదీ విజయ దశమి సందర్భంగా కలశోద్వాసన, శ్రీ భద్రకాళి అమ్మవారి జలక్రీడోత్సవాన్ని నిర్వహించనున్నారు. బతుకమ్మ పండుగ అంకురార్పన సందర్భంగా సెప్టెంబర్ 21న హరిద్రాదర్శనము, శరన్నవరాత్రయాగ పూర్వాంగవిధి. అక్టోబర్ 3న శుక్రవారం ఏకాదశి తిధిన శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణం, పుష్పయాగం, నీరాజన మంత్ర పుష్పములు, మహదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ అత్యంత వైభవంగా నిర్వహించుటకు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చకులు, ఎక్స్ అఫీషియో సభ్యులు పార్నంది నరసింహమూర్తి, వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ డాక్టర్ బి.శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, ఎస్. శ్రీధర్ రావు, మూగా శ్రీనావాస్ రావు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణకై మనమందరం
# సమన్వయంతో పని చేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**హన్మకొండ మహా;** బాలల సంరక్షణ కొరకు ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. ఇటీవల ముగిసిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతను విజయవంతం నిర్వర్తించడంతో సిబ్బంది అభినందన సభను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్ మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతం చేయడం కృషి చేసిన అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది చిన్నారులను చాకిరీ నుండి విముక్తి కలిగించడం జరిగిందని. అదే విధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి ఎటువంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా బాధ్యత వివిధ శాఖల అధికారులపై వుందని, బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష్యం పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్స్ వసుధ, అనిల్ చందర్ రావు, ఉప్పలయ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, హన్మకొండ బి. ఆర్. బి కోఆర్డినేటర్ అవంతి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల బాలల సంరక్షణ విభాగం అధికారులు ఉమా, ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు వినోద్ కుమార్, కుమారస్వామి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్స్ కల్పనా, భాస్కర్, రవికుమార్, షేర్ ఎన్జీఓ, స్కోప్ ఎన్జీఓ కోఆర్డినేటర్లు శిరీష, మనోజ్ కుమార్, ముస్కాన్ పోలీస్ డివిజన్ ఇంచార్జి, రాజన్ బాబు, రవికుమార్, సతీష్, చాంద్ పాషా, రమేష్, సిద్దయ్య లు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్. ఐ సుధాకర్, ఎస్సై భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సముద్దీన్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రామారావు, హోమ్ గార్డ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు గడ్డ మీద
# ఘనంగా బతుకమ్మ సంబురాలు

## వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క

### రాష్ట్ర మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేఖ


**వరంగల్ హన్మకొండ మహా;** ఓరుగల్లు గడ్డ మీద నేడు (ఆదివారం) నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం అవనున్నాయి. అయితే, ఆరంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసి రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందిందన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సన్నాహాక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వ వ్యాప్తంగా చాటుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# ఎండోమెంటు భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్

## దేవాదాయ భూముల కేసుల పురోగతి పై మంత్రి అసహనం... ఎండోమెంటు ప్రభుత్వ ప్లీడర్ల సమావేశంలో మంత్రి సురేఖ

**వరంగల్ మహా;** దేవుడి భూములపై న్యాయశాఖ పరంగా పోరాటం గట్టిగా చేయాలని అసలు న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి పేషీలో ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఎండోమెంటు కేసుల విషయంలో న్యాయవాదులతో ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని మంత్రి సురేఖ, ఎండోమెంటు శాఖ అధికారులను ఆదేశించారు. దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎండోమెంటు భూముల అన్యాక్రాంతానికి సంబంధించి కేసుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఎండోమెంటు ప్లీడర్ల పనితీరు పై మంత్రి సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి భూములు కాపాడటంలో ఎందుకు జాప్యం జరుగుతుందని నిలదీశారు. తన ముందు వాదించినట్టు ఇక్కడ కోర్టులో వాదించలేకపోతున్నారని మంత్రి అడిగారు. ఈ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, యాదగిరిగుట్ట ఈవో వెంకటరావు, కమిషనర్లు క్రిష్ణ ప్రసాద్, క్రిష్ణవేణి, ఎండోమెంటు శాఖ గవర్నమెంటు ప్లీడర్ (జీపీ) బీఎం నాయక్, ఏజీపీ శైలజ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. దేవుడి భూములు కాపాడటంలో లీగల్ టీం పాత్ర చాలా కీలకమైందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రి అయి రెండు సంవత్సరాలు అయిందని... ఇప్పటికీ కేసులు ఎన్ని గెలిచామో తెలియడం లేదని మంత్రి ప్రశ్నించారు. కాగా ఇప్పటివరకు ఎన్ని కేసులు గెలిచామో వివరించాలని చెప్పారు. అసలు కేసుల విషయంలో ఇప్పటివరకు వివరాలు అడిగితే... డిపార్టుమెంటులో ఎవరు చెప్ప లేకపోవడం... న్యాయ విభాగం అప్‌డేట్ చేయకపోవడం ఏంటని మంత్రి ప్రశ్నించారు. మన దేవుడి భూములు మనం దక్కించుకోవాలన్నారు. దూరదృష్టి తో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. ఏ కేసుల మీద న్యాయ పోరాటం చేశారో... వాటిని పరిష్కరించడంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయో మంత్రి సురేఖ న్యాయ వాదులను అడిగారు. అయితే, మంత్రి ప్రశ్నకు సమాధానంగా... 2002 నుంచి 2025 వరకు 1,500 కేసులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ కాల వ్యవధిలో 543 కోర్టు కేసులను డిస్పోజ్ చేసినట్టు ప్రభుత్వ ప్లీడర్లు వివరించారు. కేసుల్లో పురోగతికి సంబంధించిన అంశాలు, జడ్జిమెంట్ కాపీ ఎండోమెంటు శాఖ సెక్రటరీకి అందజేయాలని సూచించారు.





## నా నిర్ణయానికి కారణం ఇదే.. ఇదొక పాఠం : దీపికా పదుకొణె



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె రెండురోజుల నుంచి సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యారు. దీనికి కారణం ఆమె 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో నటించకపోవడమేనని చెప్పవచ్చు. కల్కి సీక్వెల్‌లో దీపిక భాగం కావడం లేదని వైజయంతి మూవీస్ అధికారికంగా ప్రకటించిన తర్వాత పాన్ ఇండియా రేంజ్‌లో ఈ వార్త వైరల్ అయిపోయింది. దీపికా పదుకొణె ఏ కారణంతో నటించడం లేదో తెలియనప్పటికీ, సామాజిక మాధ్యమాల్లో ఒక్కొక్కరు ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. అయితే, తాజాగా దీపికా తన కొత్త సినిమా గురించి ఒక పోస్ట్ చేశారు. దీపికా పదుకొణె, షారుక్ ఖాన్ ఆరోసారి జంటగా మరో సినిమా చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె అధికారికంగా ప్రకటిస్తూ ఇలా ఒక పోస్ట్ చేశారు. '18 సంవత్సరాల క్రితం 'ఓం శాంతి ఓం సినిమా' చేస్తున్నప్పుడు ఆయన (షారుక్ ఖాన్) నాకు మొదటి పాఠం నేర్పారు. ఒక సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. ఎవరితో కలిసి పనిచేస్తున్నామనే విషయాలే ఉన్నాయి. ఒక సినిమా విజయం కంటే ఎంతో ముఖ్యమైన విషయాలను చెప్పారు. ఆ మాటలనే ఇప్పటికీ నమ్ముతాను. ఆ రోజు నుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నాను. అందుకే మేము మళ్ళీ కలిసి 6వ సినిమా చేస్తున్నాము.' అని తెలిపారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న కింగ్ సినిమాలో వీరిద్దరూ కలిసి నటిస్తున్నారనే విషయం తెలిసిందే. కల్కి సినిమా నుంచి ఆమెను తప్పించిన తర్వాత ఈ పోస్ట్ చేయడంతో నెట్టింట వైరల్ అవుతుంది. కల్కిలో దీపికా పదుకొణె పర్‌ఫార్మెన్స్ చాలా బాగుందని గతంలోనే తెలుగు అభిమానులు కూడా చెప్పుకొచ్చారు. తన క్యారెక్టర్‌లో ఆమె లీనమై నటించారని ప్రశంసించారు. ఇప్పుడు ఆమె పాత్రలో మరొకర్ని ఊహించుకోవడం కష్టమని సోషల్ మీడియాలో కొందరు కామెంట్లు పెడుతున్నారు. ఇప్పుడు ఆమె పాత్రను రీప్లేస్ చేసే సత్తా ఉన్న నటి ఎవరనేది పెద్ద చర్చగా కొనసాగుతుంది.

## వాళ్లకు నచ్చినట్లుగానే నటిస్తాను: శ్రియ

రెండు దశాబ్దాల పాటు కథానాయకిగా వెలిగిన నటి శ్రియ( Shriya Saran). 2001లో ఇష్టం సినిమాతో తన ప్రయాణాన్ని మొదలు పెట్టింది. ఆ తర్వాత తమిళ పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చారు. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ, నాగార్జున, రజనీకాంత్, విజయ్, విక్రమ్, ధనుష్ వంటి అగ్ర కథానాయకుల సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. సౌత్ ఇండియాలో పలు స్టార్ హీరోలతో జతకట్టి విజయాలను అందుకున్నారు. ఆమధ్య తన చిరకాల మిత్రుడు ఆండ్రు కోచ్చోను వివాహమాడి సంసార జీవితంలోకి అడుగుపెట్టారు. అయినప్పటికీ నటనను మాత్రం వీడలేదు అడపాదడపా నచ్చిన పాత్రల్లో నటిస్తూనే ఉన్నారు. అయితే కథానాయకిగా మాత్రం రావడం లేదు అన్నది వాస్తవం. పలు చిత్రాల్లో ప్రత్యేక పాటల్లోనూ నటించిన శ్రియ ఇటీవల సూర్య కథానాయకుడుగా నటించిన రెట్రో చిత్రంలో ప్రత్యేక పాటలో మెరిశారు. అదేవిధంగా తాజాగా మిరాయ్ చిత్రంలో చాలా కీలక పాత్రను పోషించారు. దీంతో శ్రియ ఇకపై క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలకే పరిమితమవుతున్నారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. దీనిపై స్పందించిన ఆమె అభిమానులకు నచ్చే విధంగా నటిస్తే వారు మనల్ని ఇష్టపడతారని పేర్కొన్నారు. అందుకే ఇకపై అభిమానులకు నచ్చే విధంగా పాత్రను ఎంపిక చేసుకుని నటిస్తానని చెప్పారు. అయితే 43 ఏళ్ల వయసులోనూ శ్రియ తన అందాలను కాపాడుకుంటూ సామాజిక మాధ్యమాల్లో చాలా యాక్టివ్‌గా ఉండడం విశేషం.



## ఓజీ హంగామా షురూ..
### హైదరాబాద్‌లో గ్రాండ్ కాన్సర్ట్!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ 'ఓజీ' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. హరిహర వీరమల్లు ఇచ్చిన దెబ్బతో తీవ్ర నిరాశలో ఉన్న ఫ్యాన్స్ ఓజీపైనే ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్‌కు ఇంకా ఐదు రోజులు మాత్రమే ఉండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 21న సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో 'ఓజీ' కాన్సర్ట్‌ను నిర్వహించబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ కార్యక్రమం ప్రధానంగా పాటల విడుదల వేడుకగా భావిస్తున్నారు. ఈవెంట్‌కు పవన్ కల్యాణ్ హాజరవుతారా లేదా అనే దానిపై మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు. అయితే చిత్ర యూనిట్‌లోని మిగతా సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. పవన్ రాకపై క్లారిటీ వస్తే ఈ కాన్సర్ట్ మరింత గ్రాండ్‌గా మారే అవకాశం ఉంది. ఇప్పటికే సినిమా నుంచి వరుసగా అప్‌డేట్‌లు వస్తున్నాయి. ముఖ్యంగా, పవన్ కల్యాణ్ స్వయంగా ఆలపించిన వాషీ పాట నిన్న విడుదలై అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పాట సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పాటతో పాటు, మరిన్ని అప్‌డేట్‌లు త్వరలోనే వస్తాయని చిత్ర యూనిట్ తెలిపింది.

## అభిమానులను సర్‌ప్రైజ్



తెలుగు, హిందీతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది తమన్నా భాటియా. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్ డమ్ అందుకున్న ఈ భామ ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ పాపులర్ నటీమణుల్లో టాప్‌లో ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సినిమా సినిమాకు గ్లామర్ డోస్ పెంచుతూ.. కొత్త హీరోయిన్లకు గట్టిపోటీనిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంది. నెట్టింట సూపర్ క్రేజ్ ఉన్న ఈ ముద్దుగుమ్మ తన బరువుకు సంబంధించి ట్రోల్స్ బారిన పడింది. అయితే ఆ ట్రోల్స్‌కు ఏమాత్రం స్పందించకుండా సైలెన్స్‌ను మెయింటైన్ చేస్తూ వస్తోంది తమన్నా. కానీ తనపై వస్తున్న ట్రోల్స్‌ను మనసులో పెట్టుకొని క్రమం తప్పకుండా వర్కవుట్స్ చేయడమే కాకుండా కఠినమైన ఫిట్‌నెస్ మంత్రను ఫాలో అవుతూ మళ్లీ మునుపటి లుక్‌లోకి మారిపోయింది. ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ.. తాను మరింత సన్నగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పింది. మరింత నాజూకుగా, స్లిమ్‌గా తయారై రాబోయే సినిమాల్లో అభిమానులను సర్‌ప్రైజ్ చేయాలని ప్లాన్ చేసుకున్నట్టు చెప్పింది. మొత్తానికి మిల్కీ బ్యూటీ మళ్లీ పాత రోజులను గుర్తు తెచ్చేలా సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేయబోతుందని తాజా కామెంట్స్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. తమన్నా చివరగా ప్రైమ్ వీడియో సిరీస్ Do You Wanna Partnerతో ప్రేక్షకులను పలుకరించింది. తమన్నా ట్రాన్స్‌ఫార్మేషన్ ఇప్పటికే సూపర్ క్రియేట్ చేస్తుండగా.. సిల్వర్ స్క్రీన్‌పై తమన్నా కొత్త లుక్ చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com